



# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 08-09-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 357 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 1993 ముంబయి పేలుళ్ల కేసులో టాడా స్పష్టీకరణ

# ఇద్దరికి ఉరి





తాహిర్ మర్చంట్,
ఫిరోజ్ అబ్దుల్ రషీద్ ఖాన్‌కు ఉరి

గ్యాంగ్‌స్టర్ అబూసలేం,
కరీముల్లాఖాన్‌లకు జీవితఖైదు

రియాజ్ సిద్ధిఖీకి పదేళ్ల జైలు శిక్ష

ముంబయి: 1993 నాటి ముంబయి పేలుళ్ల కేసులో ముంబయిలోని ప్రత్యేక టాడా న్యాయస్థానం దోషులకు నేడు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసుకు సంబంధించి జూన్‌లో రెండో విడత విచారణ పూర్తిచేసిన న్యాయస్థానం అబూసలేం, ముస్తఫా దోసా, కరీముల్లాఖాన్, ఫిరోజ్ అబ్దుల్ రషీద్‌ఖాన్, రియాజ్ సిద్ధిఖీ, తాహిర్ మర్చంట్‌లను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. వీరిలో ముస్తఫా దోసా గుండెపోటుతో మరణించాడు. దీంతో తరువాయి 2లో

# పేదలకూ కార్పొరేట్ వైద్యం

- అమెరికన్ ఆస్పత్రికి శంకుస్థాపన
- నిర్మాణానికి 20 ఎకరాల స్థలం
- మార్చి నాటికి మొదటి దశ పూర్తి
- పెట్టుబడులతో విదేశీయులు ముందుకు వస్తున్నారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి: మరో ప్రతిష్టాత్మక వైద్య విజ్ఞాన సంస్థ ఏర్పాటుకు అమరావతి వేదికగా నిలిచింది. అమరావతి అమెరికన్ ఆస్పత్రి నిర్మాణానికి గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో 20 ఎకరాల స్థలంలో ఈ ఆస్పత్రి నిర్మాణానికి ప్రవాసాంధ్రులు ముందుకువచ్చారు. తరువాయి 2లో

## సీఎస్ఆర్ నిధులతో బహుళ అంతస్తుల భవన నిర్మాణం

- సవరణలతో కూడిన ప్రతిపాదనలు ఇవ్వండి
- వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య



విశాఖపట్నం: విశాఖ కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణానికి గాను గతంలో నిధులు సమకూర్చుకొనుటకు వివిధ కంపెనీలతో చేసుకున్న ఒప్పందంలో వ్యత్యాసాలు న్నందున, తిరిగి సవరణలతో కూడిన డిపిఆర్‌ను తయారు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య సూచించారు. తరువాయి 2లో



# సాయుధ బలగాలకే తొలి ప్రాధాన్యం

సైనికుల సంక్షేమానికి పని చేస్తాం .. రక్షణ మంత్రిగా రెండో మహిళ
రక్షణశాఖ బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్

దిల్లీ: భారత రక్షణ శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ గురువారం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రధానమంత్రి మోదీ.. ఆమెకు రక్షణ శాఖ అప్పగించిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తరువాయి 2లో

## పోలీసుల నిర్బంధంలో యడ్యూరప్ప



మంగళూరు: దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాల్లో సంఘ్‌పరివార్ కార్యకర్తలపై దాడులకు నిరసనగా కర్ణాటకలోని మంగళూరులో భాజపా చేపట్టిన ఛలో మంగళూరు ర్యాలీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. మంగళూరులోని నెహ్రూ మైదాన్ వరకు చేపట్టిన ఈ ర్యాలీని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో జ్యోతి సర్కిల్ వద్ద భాజపా కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ర్యాలీకి తరువాయి 2లో

## అమెరికాపై విరుచుకుపడుతున్న ఇర్మా

కరేబియన్ దీవులు భారీగా ధ్వంసం
రాళ్లు తప్ప మరేమీ కనబడని పరిస్థితి




వాషింగ్టన్: వరుస హరికేన్లతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోతోంది. మొన్నటిమొన్న టెక్సాస్‌లో హార్వే హరికేన్ బీభత్సం సృష్టించగా.. తాజాగా మరో హరికేన్ ఇర్మా అమెరికాపై విరుచుకుపడుతోంది. ఇప్పటికే కరేబియన్ దీవులను దాటేసిన ఇర్మా.. ప్యూర్టోరికా మీదుగా ఫ్లోరిడా వైపు కదులుతోంది. ఇర్మా కారణంగా కరేబియన్ దీవులు భారీగా ధ్వంసమయ్యాయి. ఈ హరికేన్‌లో ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది గాయపడ్డారు. బార్బుడా, సెయింట్ మార్టిన్ దీవులపై ఇర్మా ప్రభావం విపరీతంగా ఉంది. ఫ్రాన్స్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవి తరువాయి 2లో

## మెట్రోరైల్ ప్రారంభానికి మోదీకి ఆహ్వానం

*- నవంబర్‌లో ప్రారంభానికి సన్నాహాలు*
*- 72 కి.మీ. మేర నిర్మాణం*
*- ట్రయల్‌రన్ కూడా కొనసాగుతోంది*

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైల్ మొదటి దశను నవంబర్‌లో ప్రారంభించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. నవంబర్ 28 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సుకు ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా తరువాయి 2లో

### టేకిట్ ఈజీ




ఎలక్షన్లు... రాజకీయాలు... పదవులు... ఇటువంటి టెన్షన్లేం లేవు... ఏ పనికావాలన్నా ఆ శాఖమంత్రి సంతకం ఫోర్జరీ చేస్తుంటా !!

## మెరుగైన పిల్లల ఆరోగ్యానికై మెరుగైన పోషకాహారం అందించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ జి.శ్రీజన




విశాఖపట్నం: ఉన్నత విద్యావంతులు, ధనవంతులు 2 సంవత్సరములలోలోపు తమ చిన్నపిల్లలకు ఎటువంటి ఆహారం అందిస్తున్నామో అనే విషయమై సరియైన అవగాహన ఉండడం లేదు. ఎక్కువ మంది చారు అన్నం మాత్రమే పిల్లలకు అరుగుదల అని దానితోనే సరిపెడుతున్నారే తప్ప ఎదుగుదలకు తోడ్పడే సరియైన న్యూట్రిషన్ ఫుడ్‌ను మాత్రం అందించడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారి ఆద్వర్యంలో వరల్డ్ విజన్ తరువాయి 2లో



# విశాఖ నగర అభివృద్ధిలో ప్రభుత్వరంగ సంస్థల పాత్ర విశిష్టమైనది

విశాఖపట్నం : విశాఖనగర అభివృద్ధిలో ప్రభుత్వరంగ సంస్థల పాత్ర విశిష్టమైనది. మత్స్యకారుల పల్లె అయిన విశాఖ నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరంగాను, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా రూపొందడంలో విశాఖలో నెలకొల్పబడిన ప్రభుత్వరంగ సంస్థలు కీలకమైన కృషి సల్పాయి. కాని నేడు ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వ నిరాదారణకుగురై నిర్వీర్యం చేయబడుతున్నాయి, తత్ఫలితంగా విశాఖ నగరం అభివృద్ధి ఆగిపోతుంది. ఇక్కడ ఉపాధి పొందుతున్న లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు నష్టపోతున్నారు.

కావున "సాహితీ స్రవంతి" మరియు పబ్లిక్‌సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ సంయుక్తంగా "ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకుందాం-విశాఖనగరాన్ని అభివృద్ధి చేద్దాం" అనే అంశంపై కవిసమ్మేళనం నిర్వహిస్తున్నాయి. తేది 10-9-2017(ఆదివారం)న ఉదయం 10గంటల నుండి మద్యాహ్న 1గంట వరకు విజెఎఫ్ ప్రెస్‌క్లబ్ డాబాగార్డెన్స్‌లో నిర్వహించే ఈ కవి సమ్మేళనంలో ప్రముఖకవి గంట్యాడ గౌరినాయుడు, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు వొర ప్రసాద్, కార్యదర్శి చీకటి దివాకర్ తదితర ప్రముఖులు హాజరవుతున్నారు.

ఈ కవి సమ్మేళనంలో కవులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని పై అంశంపై కవితలు వినిపించవలసిందిగా కోరుతున్నాము. ఈ కవి సమ్మేళనంలో పాల్గొన కవులకు జ్ఞాపిక, ప్రశంసపత్రం అందచేయబడతాయి.

**సంతాపం** : ప్రముఖ కన్నడ రచయిత్రి, ఎడిటర్, ప్రజాస్వామ్యవాది గౌరీ లంకేష్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఆమె ఇంటిముందే కాల్చిచంపడాన్ని సాహితీ స్రవంతి విశాఖపట్నం కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

గౌరీ మృతి ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్ర నష్టం కలుగుతుంది.

ఆమె మతోన్మాదంపై పలు విశ్లేషనలు, కథనాలు ప్రసురించారు. ఈమె మృతి సాహిత్య లోకానికి తీవ్రనష్టం కలుగజేస్తుంది.

## నిరాశ్రయ కుటుంబానికి
# రూ. 20 వేల ఆర్ధిక సహాయం



కంచరపాలెం : ఇటీవల మర్రిపాలెంలో జరిగిన హత్య కేసులో మరణించిన కారు డ్రైవర్ రాజు కుటుంబం నిరాశ్రయులు కావడంతో ఇద్దరు పిల్లలతో మృతుడి రాజు భార్య దిక్కుతోచని స్థితిలో రోడ్డున పడ్డారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానికుల సహాయంతో మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి, జై భారత్ నగర్ గ్రామాధ్యక్షుడు బొగ్గు శ్రీనును సంప్రదించగా మృతుని కుటుంబ పోషణ నిమిత్తం తన వంతుగా తన స్వీయ నిధులతో రూ. 20 వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శ్రీను మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎంతో మందికి సహాయ సహకారాలందిస్తుంటామని, ఇటువంటి దీనావస్థకు చెందిన కుటుంబాన్ని ఆదుకోవడం లోనే నిజమైన తృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## వరకట్న వేదింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య


పరవాడ: వరకట్న వేదింపులు తాళలేక పెదతాడి నూకలమ్మగుడి సమీపంలోవున్న వ్యవసాయభావిలో పడి గృహిణి అత్మహత్య చేసుకుంది. వివరాలుకు వెళితే పెదతాడి గ్రామానికి చెందిన ముమ్మిన కృష్ణవేణి (24) భర్త రాంబాబు వీరుద్దరికి కుమారుడు, కుమార్తె కలరు. భర్త రాంబాబు జెసిబి అపరేటుర్‌గా పనిచేసేవాడు. వీరుద్దరికి వివాహమై ఏడు సంవత్సరాలు అయ్యింది. వీరుద్దరికీ వివాహ సమయంలో కట్నం కింద మూడు లక్షలు, బంగారం మూడు తులాలు, సారె, అడపడుచుకు రెండులక్షలు, ఒకబైకు, అచ్చంగా అరుతులాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ సరిపోలేదుని మరల వరకట్నం కోసం మామగారు పెదనీలబాబు, అత్త లక్ష్మి, అడపడుచు గొంతిన రామలక్ష్మీ వేధింపులుకు గురిచేసేవారిని పెళ్ళినప్పటి నుంచి ఇప్పటివరుకు గొడవులుతోనే జీవతం సాగింది. గురువారం ఉదయం మనస్థాపనకి గురై నూకలమ్మగుడి సమీపంలో వున్న బావిలో పడి మృతి చెందింది. తండ్రి యర్ర అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరుకు పరవాడ ఎస్ ఐ జి.వెంకటరావు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేపు జాతీయ లోక్ అదాలత్

ఆలమూరు : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. సుబ్బారావు తెలిపారు. రాజీపడే సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, లిటిగేషన్ కేసులు ఇందులో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


# ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలి

## ఉప రవాణా కమిషనర్ వెంకటేశ్వర్లు



విశాఖపట్నం : ద్విచక్ర వాహనాన్ని నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని విశాఖ నగర ఉప రవాణా కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శరీరంలోని అన్ని అవయవాలకంటే ముఖ్యమైనది తలేనని, ఎందుకంటే అందులోనుంచి శరీరంలోని వివిధ విభాగాలకు చెందిన నాడులు స్పందిస్తుంటాయని, ముఖ్యమైన విషయమేమిటంటే మెదడులో ఉన్న న్యూరానులు దెబ్బతగిలి నశించాయంటే శరీర భాగాలు చచ్చుబడడమే జరుగుతుందని అన్నారు. కావున ఈ పరిస్థితి నుండి భద్రత కావాలంటే హెల్మెట్ ధారణ తప్పని సరి సూచించారు. వాహనదారుడు వాహనంపై ప్రయాణించేటప్పుడు కేవలం ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్‌ను మాత్రమే ధరించాలి తప్ప మార్కెట్లో రోడ్ల పక్కన లభించే నాణ్యతలేని శిరస్త్రాణాలు ధరించ వద్దని సూచించారు. హెల్మెట్ ధరిస్తే ముఖం మొత్తం మూసేస్తుంది.. చమట పడుతుంది కాబట్టి హెల్మెట్ ధరించం అని చాలామంది చెప్తుఉంటారు. అది సరియైన కారణం కాదు. నాసిరకం హెల్మెట్లు ధరిస్తే అలాగే ఉంటుంది మరి. అందుకే ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్‌లు ధరించే మంచిదని సూచించారు. ప్రమాద సమయంలో మెద భాగము, గడ్డము, ముఖానికి హెల్మెట్ మంచి రక్షణ కల్గిస్తుంది కనుక దానిని తప్పనిసరిగా ధరించాలని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో హెల్మెట్‌లు ధరించే నగరంగా విశాఖ స్థానాన్ని సంపాదించడం గర్వకారణంగా ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతులు సంఖ్య గణనీయంగా తగ్గుతోందని లెక్కలు చెబుతున్నాయి. ఎందువల్లనంటే ప్రజలకు హెల్మెట్ ధారణపై సరియైన అవగాహన ఇప్పుడిప్పుడే ఏర్పడుతోంది. మృతులలో ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉన్నారంటే అందుకు కారణం ఖచ్చితంగా వారు హెల్మెట్ ధరించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. సేఫ్ విశాఖ క్యాంపెయిన్‌లో భాగంగా విశాఖ, నర్సీపట్నం, అనకాపల్లి తదితర పట్టణాలలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కేవలం అంతేకాకుండా అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరిస్తూ అలా ధరించని వారిపై 1472 కేసులు పెడ్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. రెండవ సారి రైడింగ్‌లో పట్టుబడితే మాత్రం వాహన లైసెన్స్ రద్దు చేయడం, వాహనాన్ని సీజ్ చేయడం మరియు కోర్టు ప్రాసిక్యూషన్ చేయడం కూడా జరుగుతుందని విశాఖ నగర ఉప రవాణా కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# మహిళా జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య అమానుషం



గాజువాక: మహిళా జర్నలిస్టు గౌరీ లంకేశ్ హత్య అమానుషమని, దోషులను తక్షణమే శిక్షించాలని గాజువాక జర్నలిస్టులు సంక్షేమ సంఘం డిమాండ్ చేసారు. ఈ మేరకు గాజువాక ప్రధాన కూడలి వద్ద గాజువాక జర్నలిస్టులు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో గురువారం హత్యను ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా జర్నలిస్టు గౌరీ లంకేశ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వి.జే.ఎఫ్ అధ్యక్షులు గంట్లశ్రీనుబాబు, కార్యదర్శి దుర్గారావు, నాగరాజుపట్నాయక్ లు మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై దాడులు, హత్యలు దారుణమని, కులమతాలకు అతీతంగా ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారిధిగా ఉంటూ, నిజాలను నిర్భయంగా వెలికితీసి వార్త లుగా మలిచి ప్రజలకు చేరువ చేస్తున్న మీడియా పై ఇటువంటి దాడులు అమానుషమని అన్నారు. దీనిపై లోతుగా ప్రభుత్వాలు స్పందించాలని, అప్పుడే మీడియా ప్రతినిధులకు రక్షణ వుంటుందని, అప్పుడే నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. జర్నలిస్టుల రక్షణకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన కఠిన రక్షణ చట్టాలు తేవాలసిన ఆవశ్యకత ఎంతైన ఉందని అన్నారు. మహిళలు అర్ధరాత్రి నిర్భయంగా తిరుగునప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్న బాపూజీ మాటలు నిజమైయ్యేది ఎప్పుడోనని ఆందోళన వ్యక్తం చేసారు. కనీసం సీనియర్ మహిళా జర్నలిస్టు(ఎడిటర్)కే రక్షణ లేకపోవడం పట్ల దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నట్లా?లేనట్లా? అని ప్రశ్నించారు. ఇప్పటికై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జర్నలిస్టులు టివి9 శేషు, ఐ న్యూస్ మూర్తి, రైట్ చాయిస్ గిరిబాబు, సుధాకర్, టి.వి5నాయుడు, 10టివి నాగరాజు యన్.టి కృష్ణ, నేషనల్ ఎక్టివ్ రిపోర్టర్స్ అషోసియోషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లారాజబాబు, ఆంధ్రవాయిస్ వాసు, ఆంధ్రజ్యోతి నారాయణ, అగనం పూడి వార్త రిపోర్టర్ జగదీష్, బ్రహ్మం, ఈటివి రాజు, షాక్షిటివి శశి, సురేష్, మీడియా విజన్ రాజు, నాయకులు బాటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఇద్దరికి ఉరి శిక్ష ఖరారు

మిగతా ఐదుగురికి కోర్టు నేడు శిక్ష ఖరారు చేసింది. వీరిలో తాహిర్ మర్చంట్, ఫిరోజ్ అబ్దుల్ రషీద్ ఖాన్‌కు ఉరిశిక్ష విధించింది. గ్యాంగ్‌స్టర్ అబూసలేం, కరీముల్లాఖాన్‌కు జీవితఖైదుతో పాటు రూ.2లక్షల జరిమానా విధించింది. మరో దోషి

రియాజ్ సిద్ధిఖీకి 10ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించింది.

**అబూసలెంకు ఉరిశిక్ష వేయలేం..**

ఈ కేసులో కీలక నిందితుడిగా గుర్తించిన గ్యాంగ్‌స్టర్ అబూసలెంకు ఉరిశిక్ష వేయడం కుదరదని టాడా కోర్టు స్పష్టం చేసింది. అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు సన్నిహితుడైన అబూ.. గతంలో పోర్చుగల్ పారిపోయాడు. అయితే అక్కడి పోలీసులు అబూసలేంను అరెస్టు చేసి భారత్‌కు అప్పగించారు. పోర్చుగల్‌లో గరిష్ఠ శిక్ష జీవితఖైదు మాత్రమే. దీంతో పోర్చుగల్‌తో నేరస్థుల ఒప్పందం ప్రకారం.. అబూసలేంకు ఉరిశిక్ష విధించలేమని.. అందుకే యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు కోర్టు పేర్కొంది.

సంచలనం సృష్టించిన 1993 నాటి ముంబయి బాంబు పేలుళ్ల కేసులో రెండో విడత విచారణ చేపట్టిన ప్రత్యేక టాడా కోర్టు.. జూన్ 16న తీర్పు వెలువరించింది. కీలక సూత్రధారి ముస్తఫా దోసా, గ్యాంగ్‌స్టర్ అబూసలేం సహా ఆరుగురిని దోషులుగా తేల్చింది. ఆధారాల్లేవంటూ మరో నిందితుడు అబ్దుల్ ఖయ్యూమ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. కాగా.. దోషిగా నిర్ధారించిన కొద్దిరోజులకే (జూన్ 28) ముస్తఫా దోసా గుండెపోటుతో మృతిచెందాడు.

**ఒకే రోజు 12చోట్ల పేలుళ్లు ..**

1993 మార్చి 12న ముంబయిలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. రెండు గంటల వ్యవధిలో ఉగ్రవాదులు వరుసగా 12 చోట్ల బాంబు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 257 మంది ప్రాణాలు కోల్పోగా.. 713 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసులో సీబీఐ విచారణ చేపట్టింది. బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం, టైగర్ మెమన్, మహ్మద్ దోసా, ముస్తఫా దోసాలు కుట్ర పన్ని దాడికి పాల్పడినట్లు సీబీఐ తన విచారణలో తేల్చింది. ఈ కేసులో ముంబయిలోని ప్రత్యేక టాడా న్యాయస్థానం 2007లో విచారణ ముగించింది. అందులో 100 మందిని దోషులుగా తేల్చింది. వీరిలో ఒకరైన యాకూబ్ మెమన్‌కు 2013లో సుప్రీంకోర్టు మరణశిక్ష విధించగా... 2015లో శిక్షను అమలు చేశారు.

అయితే కేసు విచారణ ముగిసే సమయంలో ముంబయి పేలుళ్లతో సంబంధం ఉందంటూ ముస్తఫా దోసా, అబుసలెం సహా మరో ఏడుగురిని అరెస్టు చేశారు. దీంతో వీరిని ప్రధాన విచారణ నుంచి వేరు చేసి రెండో విడత విచారణ చేపట్టింది టాడా కోర్టు. నేరం నిరూపణ కావడంతో ఈరోజు శిక్షలను ఖరారు చేసింది.

## సాయుధ బలగాలకే తొలి ప్రాధాన్యం

అధికారులతో కాసేపు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సాయుధ బలగాలే తన తొలి ప్రాధాన్యమని చెప్పారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి కీలకశాఖ బాధ్యతలు అప్పగించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు. రక్షణమంత్రిగా నా తొలి ప్రాధాన్యం సాయుధ బలగాలకే. వారి సంక్షేమం కోసం పనిచేస్తామని జవాన్లకు హామీ ఇస్తున్నాం అని నిర్మల అన్నారు.

మంత్రివర్గ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా నిర్మలాసీతారామన్‌కు రక్షణమంత్రి బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా నిర్మల రికార్డు సృష్టించారు. అంతకుముందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రక్షణమంత్రిగా పనిచేశారు. అయితే ఆమె ప్రధానిగా ఉంటూ రక్షణ శాఖను కూడా నిర్వర్తించారు. దీంతో రక్షణమంత్రిగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన మహిళగా నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించారు.

## అమెరికాపై విరుచుకుపడుతున్న ఇర్మా

దాదాపు 95శాతం ధ్వంసమైందని అధికారులు తెలిపారు. ఒక్క సెయింట్ మార్టిన్‌లోనే ఆరుగురు మృతిచెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. అతి చిన్న ద్వీపమైన బార్బుడాలో రాళ్లు తప్ప ఏమీ కనబడని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు తుఫానులు కూడా రావడం ఇర్మాను మరింత బలపడేలా చేస్తున్నాయి. దీని భారీ ఈదురుగాలులు తోడు కావడంతో చెట్టు నేలకూలుతున్నాయి. సగానికి పైగా దీవుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మంది ప్రజలు అంధకారంలో ఉండిపోయారు. వాతావరణం సహకరించకపోవడంతో సహాయకసిబ్బంది కూడా అక్కడికి చేరుకోలేకపోతున్నారు.

ఇర్మా వారాంతానికి ఫ్లోరిడాను తాకే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఫ్లోరిడా, ప్యూర్టోరికా, వర్జిన్ ద్వీపాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడిన హరికేన్లలో ఇర్మానే అతి పెద్దదిగా భావిస్తున్నారు. దీని ప్రభావంతో గంటకు 195 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. ఇటీవల టెక్సాస్‌లో కూడా హరికేన్ హార్వీ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. హార్వీ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా టెక్సాస్ సముద్రాన్ని తలపించింది. ఈ హరికేన్ వల్ల దాదాపు 60 మంది ప్రాణాలు కోల్పోయారు. బిలియన్ డాలర్ల ఆస్తినష్టం సంభవించింది.

## పోలీసుల నిర్బంధంలో యడ్యూరప్ప

ప్రభుత్వం అనుమతి నిరాకరించినప్పటికీ ముందుకెళ్లాలని భాజపా నిర్ణయించింది. ఆ దిశగా కార్యకర్తలు మంగళూరు వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప సహా పలువురు నేతల్ని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

కర్ణాటకలో ఇప్పటివరకు 24 మంది హిందూ సంస్థల కార్యకర్తలు హతమయ్యారని, దక్షిణ కన్నడ జిల్లాల్లో సంభవించిన ఈ హత్యలకు ఇంఛార్జి మంత్రి రమానాథరై బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భాజపా ఈ ఆందోళన చేపట్టింది.

## పేదలకూ కార్పొరేట్ వైద్యం

మొత్తం మూడు దశల్లో రూ.600 కోట్ల పెట్టుబడితో 700 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా దీన్ని నిర్మించనున్నారు. 2019 మార్చి నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తికానుంది.

## మెరుగైన పిల్లల ఆరోగ్యానికై మెరుగైన పోషకాహారం అందించాలి

ఎస్‌జిఓ వారి సహకారముతో జాతీయ పోషకాహార వారోత్సవాలు 2017 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇది వైఎంసిఎలో జరిగినది. ఈ సంవత్సరం ముఖ్యాంశం మెరుగైన పిల్లల ఆరోగ్యానికై నవజాత శిశువు నుండి 2 సంవత్సరముల వయస్సుకు తగ్గ ఆహారమును అందించుటలో సరైన పద్ధతులు అవలంబించుట గురించి చర్చించారు.

అసిస్టెంట్ కలెక్టర్ ఎంఎస్ మిషా సింగ్ మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో న్యూట్రిషన్ ఆవశ్యకతను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతీ స్త్రీ తన కుటుంబ సభ్యులను ఆరోగ్యంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. పెందుర్తి ఐసిడియస్ వారు చిరుధాన్యాలపై పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. వరల్డ్ విజన్ వారు ఐసిడిఎస్ సిబ్బందిని మెమెంటోలతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు జి. చిన్మయి దేవి, వరల్డ్ విజన్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. చాణుక్య, వరల్డ్ విజన్ ప్రతినిధి ప్రజ్ఞాకుమార్, సిడిపిఓలు సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో బహుళ అంతస్తుల భవన నిర్మాణం

గురువారం ఉదయం కెజిహెచ్ అభివృద్ధి పనులపై ఆమె జిల్లా కలెక్టర్ , అధికారులతో కెజిహెచ్‌లో సమీక్షించారు. గతంలో కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు సిఎస్ఆర్ నిధుల ద్వారా బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి నిధులు సమకూర్చడానికి ముందుకు రాగా వాటిలో రెండు కంపెనీలు నిదులు ఇవ్వటానికి చొరవ చూపనందున ముందుగా చేసుకున్న ఒప్పందంలో వ్యత్యాసాలు ఉన్నందున సవరణలతో కూడిన డిపిఆర్ మరియు డ్రాఫ్ట్ అగ్రిమెంట్ తాయారు చేయాలని ఎపిఎంహెచ్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. ఈ డిపిఆర్ మరియు డ్రాఫ్ట్ అగ్రిమెంట్ ఈ నెల 11వ తేదీ సాయంత్రం లోగా తయారు కావాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సిఎస్ఆర్ నిధులు సమకూర్చే కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ నిర్మాణపు కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించి, పనుల పురోగతిని వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. నెలకోసారి పనుల పురోగతిని సమీక్షించుకోవాలన్నారు. అంతేగాక పనుల పురోగతిని ఎల్లప్పుడూ సమీక్షించేందుకు అధికారులతో మోనటరింగ్ కమిటీని నియమించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిదులు సమకూరుస్తున్న కంపెనీల వివరాలను, ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతిని ప్రిన్సిపల్ సెక్రటరీకి వివరించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సూచనలను అమలు పరుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ కెజిహెచ్‌లో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదించారు. సిబ్బంది అవసరం, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, కార్డియాలజీ విభాగానికి మరమ్మతులు, వివిధ అంశాలను ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చారు.

కెజిహెచ్‌కు అన్ని అవసరాలకు తీర్చడానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటామని ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ కెజిహెచ్‌లోని వివిధ విభాగాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్. సుబ్బారావు, ఎపిఎంహెచ్ఐడిసి సంచాలకులు గోపీనాథ్, ఆర్ఎంఓలు డాక్టర్ శాస్త్రి, డాక్టర్ బంగాయ్య, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# విభాగాల పరిశీలన

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

- సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి
- బోధనకు అధిక ప్రాధాన్యమిచ్చి ఉత్తములుగా తీర్చిదిద్దాలి



విభాగాలను తనిఖీ చేస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం విభాగాలను గురువారం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పరిశీలించారు. ఉదయం న్యాయ కళాశాలలో తరగతులు నిర్వహణ, సిబ్బంది హాజరు వంటివి పరిశీలించారు. విద్యార్థులకు తరగతుల నిర్వహిస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. సిబ్బంది సకాలంలో విధులను హాజరు కావాలని, తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆచార్యులకు సూచించారు.

న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశరావు, ఆచార్య వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ బాలల్లో సృజనాత్మకత పెంపొందించాలి

## -కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : అంగన్‌వాడి బాలల్లో సృజనాత్మకత పెంపొందించేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జివియంసి రెల్లివీధి లోని పాఠశాలలో కొత్తజాలరిపేట అమగన్‌వాడీ కేంద్రాలు, ప్రీ స్కూల్స్‌ను గురువారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటించారు. పిల్లలకు వ్రాయడం, చదవడంలో బాగా తర్ఫీదునివ్వాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీలలో మొత్తం 220 మంది విద్యార్ధులున్నారని, సక్రమంగా హాజరవుతున్నారని అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ, కమిషనర్‌కు తెలిపారు. ప్రీ స్కూల్స్ నిర్వహణ పట్ల కమిషనర్ హరినారాయణన్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 5వ తరగతి విద్యార్ధులతో పాఠాలు చదివించారు. అనంతరం డిజిటల్ తరగతిని సందర్శించి బోధనను తిలకించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబశివరావును వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మరుగుదొడ్లను పరిశీలించి మరింత పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. తొలుత మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పర్యటనలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) యస్ యస్ వర్మ, బాల్యం ప్రాజెక్టు అధికారి రత్నకుమార్, కన్సల్టెన్సీ ప్రతినిధి పాల్గొన్నారు.

## 13న సింహాద్రిపై

# జన్మాష్టమి వేడుకలు

సింహాచలం : పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం సింహాద్రిపై ఈనెల 13న జన్మాష్టమి వేడుకలు జరుగనున్నట్లు ఆలయ కాయనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ తెలిపారు. ఈ సంధర్భంగా ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు ఆలయ వైదిక వర్గాలు తెలిపాయి. 14వ తేది సాయంత్రం గం.4లకు ఉట్లసంబరం జరుగనుంది.

13వ తేదీ సాయంత్రం గం.7ల తరువాత స్వామివారి దర్శనములు లభించవు అని సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులు తెలిపారు.

## జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య

# అతి హేయమైన చర్య



విశాఖపట్నం : బెంగళూరులో దారుణ హత్యకు గురైన ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్‌కు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వై.ఎస్.ఆర్.సి.పి యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం నోటికి నల్ల రిబ్బనులు కట్టుకుని జర్నలిస్ట్ దారుణ హత్యను ఖండిస్తూ తమ నిరసన వ్యక్తం చేసారు .వై.ఎస్.ఆర్.సి.పి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ గౌరీ లంకేశ్ ఎంతో ఉన్నతమైన భావాలతో పత్రికను నడుపుతూ బందిఖానాలకు కానీ బెదిరింపులకు కానీ తలొగ్గకుండా ముందుకు సాగారని, ఆమె జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం అని అలాంటి మనిషిని హత్య చేయడం ఎంతో హేయమైన చర్యగా అభివర్ణించారు.

గౌరీ లంకేశ్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అప్పుడు మాత్రమే మరో నిజాయితీపరుడైన జర్నలిస్ట్ నిర్భయంగా వార్తలు రాయగలరన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రఘాడ సానుభూతిని తెలియజేస్తూ, దేవుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని, ఎక్కడున్నా గౌరీ లంకేశ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో చిట్టిబొయినా విజయ్, బాదంపూడి వాసు, రాజు, రెడ్డి శ్రీను, సూర్య ప్రసాద్, బోట్ల శ్రీను, సీతారెడ్డి, పోలవరపు అనిల్, జిలాని, భవాని, అప్పారావు, చైతు, రాజు, బండి దేముడు, నరసారెడ్డి, అశోక్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపునీరు ఒడిసి పట్టుకుంటాం : ఈవో

సింహాచలం : మనకు ప్రకృతి ప్రసాదించే గొప్పవారం వర్షం. వర్షాకాలంలో వర్షపునీటిని ఒడిసి పట్టుకుంటే అసలు నీటిసమస్యే ఉండదు. అయితే వర్షపునీటిని ఎలా ఒడిసి పట్టుకోవాలనేదే సమస్య ఒకవేళ పట్టుకుంటే కొన్నిరోజులు పాడైపోతుందనే కదా.... అనే ప్రశ్న. ఈ సందేహాలకు సింహాచలం దేవస్థానము రాష్ట్రంలోనే తొలిసారిగా వర్షపునీటిని శుద్ధి చేసుకుని, నిల్వచేసుకుని వాడుకోవడమే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఇన్నాళ్లకు సింహాచలం దేవస్థానము ఏర్పాటుకు నడుం బిగించింది. ఇప్పటికే వున్న బోరు బావులకు, ఇంకుడు గోతులకు నీటిని పంపించే ప్రక్రియ ప్రారంభించింది. వర్షపునీరు చాలా శ్రేష్ఠంగా ఉంటాయని బయట ప్లాంట్ల సుద్ద జలంకంటే చాలా బాగుంటుందని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. దీనికైనా ఖర్చు చాలా తక్కువ అని ఆయన తెలిపారు. సింహగిరిపై సత్రాలు, అన్నదానం భవనం, ఉచిత యాత్రిక సదన్ తదితర రూఫ్ టాప్ ఏరియా 6,325 చరుపు అడుగులు, సంవత్సరానికి సరాసరిగా వర్షపునీరు 1,010 మిల్లీమీటర్లు 4,42,680లీటర్లు నీరు వృధా అయ్యేదని, ఇకపై అటువంటి సమస్య ఉండదని ఆయనతెలిపారు. ఈ వర్షపునీటి ఫిల్టర్ నీటివలన కొండపైన ఆలయ అవసరాలతోపాటు భక్తుల అవసరాలకు ఎంతో ఉపయోగం ఉంటుందని కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఇకపై ప్రక్రుతి ప్రసాదం అయినటువంటి వర్షపునీటిని వృధాగా పోనివ్వం అని ఆయన అన్నారు. వాటర్‌ఫిల్టర్‌ను ఒక దాన్ని నీటిని నిల్వచేసుకునే సంప్‌లోకి, మరొకదాన్ని బోరుబావితో అనుసంధానం చేయాలి. ఈ ఫిల్టర్ వర్షపు నీటిని పునర్వినియోగానికి పనికొచ్చేలా శుద్ధిచేస్తుంది. 80శాతం నీటిని తిరిగి వాడుకోవచ్చు. ఈ నీటిని నేరుగా సంప్‌లోకి పంపించి నిల్వచేసుకోవచ్చు. సంప్‌లు లేనిపక్షంలో లేదా నిండిపోతే.. ఆ నీటిని బోరుబావుల్లోకి మళ్లించి నింపుకోవచ్చు అని ఆయన తెలిపారు

## రోగులతో యలమంచిలి ఆసుపత్రి కిటకిట

యలమంచిలి రూరల్ : వాతావరణంలో మార్పుల కారణంగా గ్రామాల్లో జ్వరాల బారిన పడుతున్నాయి. దీంతో యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు కిటకిటలాడుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా గత వారం రోజులుగా రోగులతో ఆసుపత్రి కిక్కిరిసిపోతుంది. అరకొర సదుపాయాలతో ఉన్న ఈ ఆసుపత్రి కోసం రోగులు ఉదయం నుంచి పడిగాపులు కాసి వైద్య సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రుల్లో మలేరియా తదితర రోగుల సంఖ్య అధికమైంది. గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

## కస్తూర్బా పాఠశాలకు జెరాక్స్ మెషిన్

రావికమతం : రావికమతం మండలం గర్నికం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు మండల సీఆర్పీ గుంటూరు రామారావు ప్రింటర్ కమ్ జెరాక్స్ మెషిన్‌ను వితరణగా అంద జేశారు. పేద విద్యార్థులకు ఎన్నో విధాలుగా సేవలందిస్తున్న రామారావు స్కూల్‌కు జెరాక్స్ మెషీన్ అందించడం పట్ల ప్రిన్సిపాల్ రాణి, ఎంపిపి దంగేటి రామకృష్ణ, ఎంఇఒ అప్పారావు అభినందించారు.

# కెజిహెచ్‌లో నర్సు పోస్టు ఖాళీలను తక్షణం నింపాలి

## నర్సుల ఆందోళనకు సిఐటియు మద్దతు

విశాఖపట్నం : కెజిహెచ్‌లో పని భారానికి తగ్గట్లు ఖాళీలను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనర్సుల సంఘం ఆధ్వర్యంలో నర్సులు చేపట్టిన దశలవారీ ఆందోళనకు సిఐటియు గ్రేటర్ విశాఖనగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోంది.

ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయని అయిన కెజిహెచ్‌లో రోగుల సంఖ్యకు తగ్గట్లు సిబ్బందిలేక పోవడం వలన ప్రస్తుతం పని చేస్తున్న నర్సులపై తీవ్రంగా పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారు.

1500 పడకలున్న కెజిహెచ్‌లో పూర్తిస్థాయిలో నర్సింగ్ సేవలందించాలంటే 845మంది స్టాఫ్‌నర్సులు, 170 హెడ్ నర్సులు కావాల్సిఉండగా 384మంది స్టాఫ్‌నర్సులు, 48మంది హెడ్ నర్సులు మాత్రమే ఉండటం వలన, వైద్య సేవలందక రోగులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వ ప్రవేటీకరణ విధానాల వలన వైద్యం ఖరీదవడంతో ప్రభుత్వ ఆసుపత్రి కెజిహెచ్‌కు వచ్చే నిరుపేదల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.

కావున కెజిహెచ్‌లో నర్సులు, డాక్టర్ పోస్టుల ఖాళీలను వెంటనే నింపడం ద్వారా నిరుపేదలకు వైద్యం పూర్తిస్థాయిలో అందేటట్లు చంద్రబాబునాయుడు ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. తమ న్యాయమైన డిమాండ్లపై పోరాడుతున్న నర్సింగ్ సిబ్బందికి కార్మికవర్గం, ప్రజానీకమంతా అండగా నిలబడాలని కోరుతున్నాం.

చంద్రబాబునాయుడు ప్రభుత్వం వైద్యాన్ని ప్రైవేట్‌పరం చేసే విధానాన్ని విడనాడాలని, ప్రభుత్వమే ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యమందించేరీతిలో చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలని, లేనట్లయితే విశాఖనగర కార్మికవర్గాన్ని కదిలించి ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిస్తున్నాం.

# చిలకపేట వాసులకు పియంఏవై క్రింద గృహాలు

## -కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : చిలకపేట కాలనీకి చెందిన 68 కుటుంబాలకు స్లమ్ రిహేబిలిటేషన్ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గృహాలను నిర్మించనున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. చిలకపేట కాలనీ వాసులు కాలనీని ఖాళీ చేయడం పట్ల అభినందించారు. నలభై సంవత్సరాల క్రితం నిర్మించిన కాలనీ శిధిలావస్థలో ఉండి, ప్రమాద భరితంగా ఉన్నందున ఖాళీ చేయిస్తున్నట్లు వివరించారు. ఖాళీ చేయడానికి ముందుకు వచ్చిన కాలనీ వాసులను ఆయన అభినందించారు.

కాలనీని పునర్నించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు, జివియంసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ఏసిపిలు సత్యనారాయణ, నాయుడు, జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఏసిపి రామమోహనరావు, సిఐలు కేశవరావు, బంగారు పాప తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఆరిపాక పశువైద్య అధికారి భావన




ఉచిత పరీక్షలు చేసిన ఆరిపాక పశువైద్య అధికారి భావన

సబ్బవరం: రైతులు పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధులు ముందుగానే గుర్తించినట్లయితే వాటిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునని ఆరిపాక పశువైద్య అధికారి భావన అన్నారు. మండలంలోని పైడివాడ గ్రామంలోని గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో అందుబాటులో గోపాల మిత్రులు వుంటారని, ఈ ఖరీఫ్ సీజన్‌లో పశువులకు రకరకాల వ్యాధులు ప్రబలే అవకాశం వుందన్నారు. వెంటనే వాటిని గుర్తించి దగ్గరలో వున్న పశువైద్యశాలకి తీసుకురావాలని రైతులను కోరారు. అనంతరం ఈ శిబిరంలో 23 పశువులకు గర్భకోశ వ్యాధులు, 6 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు, 12 ఎదకురాని పశువులకు చికిత్స చేసి 21 లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎ.శ్రీనువాసరావు, గోపాలమిత్రులు జి.కిషోర్, ఎం.భాస్కర్, గ్రామ సర్పంచ్ దాసరి వెంకటరమణ, దాసరి నరసింహులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు

విశాఖపట్నం : విద్యార్థులు పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ ఫుడ్ న్యూట్రిషన్, బయోటెక్నాలజీ విభాగాలు నిర్వహించిన జాతీయ పోషకాహార వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచుకి ప్రాధాన్యం ఇస్తూ నేడు పోషకాహారాన్ని పక్కన పెడుతున్నారన్నారు. నేను గ్రామాలలో సైతం పోషకాహార లోపం దర్శనమిస్తోందన్నారు.

జంక్‌ఫుడ్స్‌కు అలవాటు పడి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసు కోవడానికి యువత ఆసక్తి చూపడం లేదన్నారు. పోషకాహార ప్రాధాన్యతను తెలుసుకుని యువతరం ఇతరులను చైతన్యవంతం చేయా లన్నారు. ఈ సందర్భంగా విభాగ విద్యార్థులు తయారు చేసిన వివిధ ఆహార పదార్ధాలను వీసీ రుచి చూశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు భాగస్వామ్యం అభిలషనీయమన్నారు. పోషకాహారం తీసుకోవడం, జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార ప్రాధాన్యత-వ్యాధులపై డాక్టర్ మైథిలి ప్రసంగించారు.

కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.ఇ బాబు, విభాగాధిపతి ఆచార్య బి.వి సాందీప్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పోషకాహ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

# విజయభాను

## సంపాదకీయం

### సంబంధాల బలోపేతానికే..

భారత, చైనాల మధ్య సమతుల్యం సాధించాలనే ప్రయత్నం కూడా చేస్తున్నది. కానీ చైనా ప్రదర్శిస్తున్న వేగం భారత్ కనబరుచలేదు. సూ కీ తల్లి ఖిన్ కీ భారత్‌లో రాయబారిగా పనిచేశారు. సూ కీ ఢిల్లీలోనే తన కళాశాల విద్యను అభ్యసించారు. అయినా ఈ సాన్నిహిత్యాన్ని భారత్ ఇంతకాలం ఉపయోగించుకోలేకపోయింది. అందుకే మోదీ పర్యటన పట్ల మయన్మార్‌లో ఆసక్తి వ్యక్తమవుతున్నది. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య అవగాహనకు తోడ్పడ్డది. అయితే ఈ పర్యటన విజయవంతం అయిందా కాలేదా అనేది ఇక ముందు భారత్ అనుసరించే వైఖరి మీద ఆధారపడి ఉంటుంది. మయన్మార్ ప్రాధాన్యాన్ని భారత్ ఇప్పటికైనా గుర్తిస్తే రెండు దేశాలకూ శ్రేయస్కరం. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఆగ్నేయాసియా ముఖద్వారమైన మయన్మార్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడం భారత్‌కు ఎన్నోవిధాల శ్రేయస్కరం. మోదీ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య పదకొండు ఒప్పందాలు కుదురడం రెండు దేశాల మధ్య బలపడుతున్న సుహృద్భావాన్ని సూచిస్తున్నది. ఇందులో నావికా భద్రతా ఒప్పందం కీలకమైనది. కొత్తగా ప్రజాస్వామ్య వ్యవస్థలోకి అడుగుపెట్టిన మయన్మార్‌కు తదనుగుణమైన వ్యవస్థలను నిర్మించుకోవడంలో భారత్ సహకారం అవసరం. ప్రజా సంక్షేమానికి సంబంధించి కూడా భారత్ సాధించిన పురోగతి మయన్మార్‌కు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో పదకొండు ఒప్పందాలు వ్యాపార, రక్షణ, సాంస్కృతి, మానవ వనరుల వంటి భిన్న రంగాలలో సంబంధాలను బలోపేతం చేసేవిగా ఉన్నాయి. మయన్మార్‌పై చైనా ప్రభావాన్ని తగ్గించి, భారత్‌తో అనుబంధం పెంచుకునేందుకు మోదీ పర్యటన ద్వారా కొంత ప్రయత్నం జరిగింది. మోదీ పర్యటనకు ముందు జరిగిన రోహింగ్యాల వివాదం అనుకూల పరిస్థితులను కల్పించింది. గత నెల 25వ తేదీన మయన్మార్‌లోని పోలీసు, సైనిక శిబిరాలపై తీవ్రవాదుల దాడులు జరిగాయి. ఆ తరువాత మయన్మార్ చేపట్టిన భారీ సైనిక చర్య ఫలితంగా అనేకమంది రోహింగ్యా ముస్లిం ప్రజలు చెల్లాచెదురయ్యారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో తాము మయన్మార్‌కు అండగా నిలుస్తామని ప్రధాని భరోసా ఇవ్వడం పట్ల మయన్మార్ అధినాయకి ఆంగ్‌సాన్ సూకీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌కు వలసవచ్చిన దాదాపు నలభై వేల మంది రోహింగ్యాలను తిప్పి పంపే విషయం లో రెండు దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, ద్వైపాక్షిక సంబంధాలపై ఆ ప్రభావం పడకుండా జాగ్రత్తపడ్డారు. భారత్‌కు వ్యూహపరంగా ఇతర్రతా మయన్మార్ కీలకమైన దేశం. ఇటీవలి వరకు పశ్చిమం వైపు మాత్రమే భారత్ దృష్టి ఉండేది. తూర్పు దేశాలతో సత్సంబంధాలు అంతగా లేవు. ప్రపంచీకరణలో భాగంగా ప్రాంతీయ వాణిజ్యం పెరుగడంతో భారత్ తూర్పు వైపు చూపు నిలుపడం ప్రారంభించింది. మొదట లుక్ ఈస్ట్ పాలసీ ఉంటే దానిని ఇప్పుడు యాక్ట్ ఈస్ట్ పాలసీగా చెబుతున్నారు. ఆగ్నేయాసియా దేశాల కూట మి (ఆసియాన్)తో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలంటే, ఈ దేశాలలో మొదటగా మన దేశ సరిహద్దున ఉండేది మయన్మారే. ఆగ్నేయాసియాతో అనుసంధానం నెలకొనాలంటే మొదట మయాన్మార్‌తో రహదారులను నిర్మించుకోవాలె. భారత్, మయన్మార్ మధ్య సుదీర్ఘమైన 1, 640 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు ఉన్నది. తీవ్రవాదంతో అతలాకుతలమవుతున్న నాగాలాండ్, మణిపూర్ వంటి రాష్ట్రాలు మయన్మార్ సరిహద్దులో ఉన్నాయి. అందువల్ల ఈశాన్య ప్రాంత సుస్థిరతకు మయన్మార్ తోడ్పాటు అవసరం. చైనా ప్రభావాన్ని తగ్గించడానికి కూడా మయన్మార్‌తో చెలిమి అవసరమే. అందువల్ల భారత్ రహదారుల అనుసంధానంపై దృష్టి పెట్టాలె. నైపుణ్య శిక్షణ, సరిహద్దు వాణిజ్యం వంటి రంగాలపై దృష్టిపె ట్టాలె. రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను ప్రోత్సహించడం వల్ల మైత్రి మరింత బలోపేతం అవుతుంది. మయన్మార్‌లో సైనిక పాలన ఉన్నప్పుడు చైనాతో సాన్నిహిత్యం ఉండేది. సూ కీ నేతృత్వంలో సాగిన ప్రజాస్వామ్య ఉద్యమానికి భారత్ సంఘీభావం తెలిపింది. కానీ ప్రజాస్వామ్య ఉద్యమం విజయం సాధించి, సూ కీ చేతికి పగ్గాలు వచ్చిన తరువాత సత్సంబంధాలు బలోపేతం చేసుకోవడంలో భారత్ విఫలమైంది. సూకీ భారత్ కన్నా ముందే చైనా సందర్శించారు. మయన్మార్‌లో భారీ పెట్టుబడులు పెట్టిన చైనా వన్ బెల్ట్ వన్ రోడ్ పథకాకంలో చేరేలా ఆ దేశాన్ని ఒప్పించింది. మయన్మార్‌లోని సాయుధ తిరుగుబాటు గ్రూపులను శాంతింపజేసి మయన్మార్ ప్రభుత్వంతో చర్చలు జరిపించడంలో చైనా క్రియాశీల పాత్రను పోషించింది. కానీ భారత్‌తో మయన్మార్ చేపట్టిన ప్రాజెక్టులన్నీ మెల్లగా సాగుతున్నయి. మౌలిక వసతులు లేకపోవడం వల్ల భారత్ సరిహద్దు ప్రాంతంలో వాణిజ్య మండలాన్ని ఏర్పాటుచేయడం లేదని మయన్మార్ ప్రకటించింది.

## విమాన టిక్కెట్ల బుకింగ్‌కు కొత్త నిబంధనలు




న్యూఢిల్లీ: దేశీయంగా విమాన ప్రయాణీకులకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలు చేయనుంది. దేశీయ సర్వీసులపై కూడా తప్పనిసరి నిబంధనలను తీసుకురానుంది. ముఖ్యంగా దేశీయ విమాన టికెట్ల బుకింగ్ కోసం ఏదో ఒక ఐడి కార్డు జతచేయడం మాండేటరీ చేయనుంది. దీనికి సంబంధించి నో ఫ్లై లిస్ట్ (ఎన్ఎఫ్ఎల్)ను ప్రకటించ నుంది. వచ్చే ఏడాది జులై నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. కేంద్రం ప్రకటించనున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం దేశీయ విమానం టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ఏదో ఒక గుర్తింపు కార్డు జతచేయాల్సిందే. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఓటర్ ఐడి లాంటి గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి అని పౌర విమానయాన శాఖ సహాయమంత్రి జయంత్ సిన్హా తెలిపారు. మంగోలియాలో జరిగిన విమానయాన భద్రత సదస్సులో పాల్గొని తిరిగొచ్చిన సందర్భంగా మంత్రి 'నో ఫ్లయ్' జాబితాపై నిబంధనలను రూపొందించినట్లు పేర్కొన్నారు. తుది నియమాలను శుక్రవారం నాడు విడుదల చేయనున్నామని తెలిపారు.

ఎన్ఎఫ్ఎల్ అమలు ఖరారైన తరువాత ఈ జాబితాలోని వారు మారు పేర్లతో టికెట్లను కొనుగోలు చేయకుండా చూసేందుకు సాధ్యమైనంత త్వరలో డిజిటల్ బోర్డింగ్ కార్డులను ప్రవేశపెట్టనున్నామన్నారు. దీని కోసం ఆధార్ కార్డులతో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విమానాల భద్రత, అవాంఛనీయ ఘటనల నివారణ లక్ష్యంగా నో ఫ్లయ్ జాబితా నిబంధనలను తయారు చేసినట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చీఫ్ బీఎస్ భుల్లార్ వెల్లడించారు. కాగా ఇప్పటివరకూ అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు పాస్ పోర్టు తప్పనిసరి, కానీ దేశీయ విమానాల టిక్కెట్ బుకింగ్‌కు ఎలాంటి గుర్తింపు కార్డు అవసరం లేదు. అయితే ఇకపై నిబంధనలో మార్పులు చోటుచేసుకోబోతున్నాయి.

## కిమ్ జాంగ్ ఉన్ ఆస్తులపై కొరడా!



ఐరాస: ప్రపంచ దేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా.. వరుస అణు పరీక్షలతో గుబులు రేపుతున్న ఉత్తరకొరియాపై మరిన్ని ఆంక్షలకు రంగం సిద్ధమైంది. ఉత్తరకొరియాకు చమురు ఎగుమతిని నిషేధించాలని, ఆ దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్‌కు ఉన్న ఆస్తులన్నింటినీ స్తంభింపజేయాలని తాజాగా అమెరికా ప్రతిపాదించింది.

ఈ మేరకు ఉత్తర కొరియాపై కొత్త ఆంక్షలకు సంబంధించిన ముసాయిదాను భద్రతా మండలి సభ్యులకు అమెరికా పంచింది. వరుసగా ఆరోసారి అణుపరీక్షలు నిర్వహించడమే కాకుండా.. హైడ్రోజన్ బాంబును సైతం పరీక్షించామని, అమెరికాపై దాడి చేస్తామని ఉత్తర కొరియా రెచ్చగొడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ఆంక్షలను ప్రతిపాదిస్తూ అమెరికా ముసాయిదా రూపొందించింది. అయితే, అణు పరీక్షలు మానుకోవాలని హెచ్చరిస్తూ ఐరాస ఇప్పటికే అత్యంత కఠినమైన ఆంక్షలను ఉత్తర కొరియాపై విధించింది. ఈ నేపథ్యంలో మరిన్ని ఆంక్షలను భద్రతా మండలి సభ్యులైన రష్యా, చైనా వ్యతిరేకించే అవకాశముంది.

ఇప్పటికే ఉత్తర కొరియా నుంచి బొగ్గు గనుల ఎగుమతులను ఐరాస నిషేధించింది. దేశ ఎగుమతుల్లో మూడోవంతు వాటాఈ బొగ్గు ఎగుమతులదే. వీటిని నిషేధించడంతో కొరియాకు బిలియన్ డాలర్ల మేర భారం పడనుంది. ఇక, కొరియాకు ఇంధన ఉత్పత్తుల సరఫరాను పూర్తిగా నిలిపివేయాలని, ఆ దేశ వస్త్ర పరిశ్రమ ఎగుమతులను నిషేధించాలని అమెరికా తాజాగా ప్రతిపాదించింది. అంతేకాకుండా కిమ్ జాంగ్ ఉన్, కొరియా ప్రభుత్వ ఆస్తులను స్తంభింపజేయాలని, ఆ దేశ అధికారుల విదేశీ పర్యటనలను నిషేధించాలని సూచించింది. కొరియా కార్మికులు విదేశాల్లో పనిచేయకుండా నిషేధించాలని పేర్కొంది. దుస్తుల ఎగుమతులు, విదేశాల్లో పనిచేస్తున్న తమ కార్మికుల ఆదాయం వల్లే విదేశీ ద్రవ్యాన్ని కొరియా ఆర్జించగలుగుతోంది. వీటిని నిలిపేస్తే.. కొరియా మనుగడ కష్టమై.. దారిలోకి వస్తుందని అమెరికా భావిస్తోంది. అయితే, ఈ ఆంక్షల అమలుకు భద్రతా మండలిలో వీటో అధికారమున్న చైనా, రష్యా ఎంతవరకు సహకరిస్తాయనేది ప్రశ్నార్థకమే.

## 'కోహ్లితో చాలా బాగుంది'

కొలంబో: శ్రీలంక పర్యటనలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లితో కలిసి పని చేయడం ఒక సంతోషాన్ని కల్గించిందని స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్పష్టం చేశారు. అటు టెస్టు సిరీస్ నుంచి మొదలుకొని, చివరి ట్వంటీ 20 మ్యాచ్ వరకూ చూస్తే కోహ్లి తనకు ఎంతో స్వేఛనిచ్చాడని కుల్దీప్ పేర్కొన్నారు. ఒక కెప్టెన్ బౌలర్ కు స్వేఛనివ్వడంతో ఎటువంటి ఒడిదుడికులు లేకుండా బౌలింగ్ చేసినట్లు తెలిపారు.

'విరాట్ ఒక నాయకుడు. మనం ఫీల్డ్ లో ఏమి చేయాలని అనుకుంటున్నామో అదే చేయమనే స్వేఛనిస్తాడు. ప్రధానంగా కోహ్లి వద్ద బౌలర్లకు విపరీతమై స్వేఛో ఉంటుంది. నేను ఎప్పుడైతే బౌలింగ్ చేస్తానో, అప్పుడు విరాట్ నా వద్దకు వచ్చి ఫ్రీగా బౌలింగ్ చేయమని చెబుతారు. బౌలర్లకు స్వేఛో నివ్వడంలో మాపై ఒత్తిడి ఉండదు.

మమ్ముల్ని ముందుండి విరాట్ నడిపించే తీరు నిజంగా అమోఘం. అటు బ్యాట్ తోనూ, ఇటు ఫీల్డింగ్ లోనూ విరాట్ ఎప్పుడూ ప్రత్యేకతను చాటుకుంటూనే ఉన్నారు. విరాట్ తో పాటు జట్టు సమష్టి క ృషి కూడా బాగుంది'అని కుల్దీప్ అన్నారు. ఓవరాల్ గా లంకేయులతో ద్వైపాక్షిక సిరీస్ లో తన ప్రదర్శన ఒక కొత్త అనుభూతిని తీసుకొచ్చిందన్నారు.

## ఇంట్లోకి దూసుకెళ్ళిన లారీ

విజయవాడ: భారీ లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన విజయవాడలోని రాజీవ్ నగర్‌లో గురువారం ఉదయం చోటు చేసుకుంది. రాజీవ్ నగర్ రోడ్‌లో వెళ్తున్న లారీని డ్రైవర్ మలుపు తిప్పే ప్రయత్నంలో అదుపతప్పి ఇంటి ప్రహరిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ప్రహరీ వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో ప్రహరీ సమీపంలోని ఒక మోటార్ వాహనం, 4 సైకిళ్ళ ధ్వంసం అయ్యాయి.

లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కవి సమయం

### 'వాత్సల్యం'

ఒళ్లు పులకరించేద
గుండె జల్లరించేద
నాడిచల్లబడేయద
కాళ్లు-చేతులు వణుకుచుండేద
అణువణువులో దాగి ఉన్న ప్రాణం
అరపాదాలకు ఏరేద
మాతా!.. పితా! మరణవార్త
పిడుగుపాటు అయ్యేద ...'ఒళ్లు'
నోరు మెదపకుండద
కన్నీళ్లు జారకుండద
కోళ్లన్ని కుప్పకూలిపోవద
పున్నమి నరకం నుండి తప్పించుటకై;
తలకొరవని-చితిని నిప్పంటించుటకై
చేతులేలా వచ్చెద
ఆ, హృదయం- ఎంత వికారం చెందేద
...'ఒళ్లు'
పకృతి వలయంలో
మాతృమూర్తుల ప్రాణాలను
హరించుకుపోయే యముడ్ని

ఏడి-ఎక్కడని రౌద్రం చెందెద
ఎంత దైవస్మరణ ఉండునో!
మాతా!...పితా వియోగం చెందేకా!
అంత దైవస్మరణను కోల్పోయద
ఆ, మతకను - మైమరిచేది
దశ దిశాలా! .. సంవత్సరికాలా
ఎన్నాళ్లు - ఎన్నేళ్లు!
ఏ మాతృమూర్తిని చూసి అమ్మా! అని
వాపోయద
ఏ పితృమూర్తుడి చూసి నాన్నా! అని
భ్రమపడియద
అస్తమించే, ఆశీరోరలపై
గుర్తు - మచ్చలు పెట్టాం
ఉదయ కిరణమై - మా ఉదరంలో
ఉదయిస్తే- మీ పేర్లు పెట్టుకుంటాం
...'ఒళ్లు'

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం:9493531285

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : విదియ ఉ.11.02;
ఉత్తరాభాద్ర మ.1.55; రా.వ.1.39ల 3.13

శుక్రవారం
08-09-2017

**మేషం** : క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది.



## లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

### సంకీర్తన

లక్ష్మి స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు.

తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది.

గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు.

రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు.

ఈ వ్రతమహిమతో... లక్ష్మి స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి.

వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు.

ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది.

దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఆర్డీవో కార్యాలయం వద్ద ఆశ వర్కర్ల ధర్నా



ఆర్డీవో కార్యాలయంవద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆశ వర్కర్ల కనీస సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నా, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ నెలకు రూ.6వేల వేతనం చెల్లించాలన్నారు. పారితోషక బకాయిలు, ఏజెన్సీ ఆశాల గౌరవ వేతనం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పని భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించా లన్నారు. పిహెచ్‌సిలలో మంచినీరు, మరుగు దొడ్డి, సమావేశపు గది వంటి మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. పిహెచ్‌సి, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. ఖాళీల భర్తీ చేయాలన్నారు. చంద్రన్న సంచార చికిత్స బకాయిలు చెల్లించాలని, పారితోషకం రూ.300కు పెంచాలన్నారు. యూనిఫాం, అలవెన్స్ చెల్లించాలన్నారు. అర్హులైన వారికి ఏఎన్ఎం శిక్షణ ఇచ్చిన నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వి.వి.రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అప్పలరాజు, డి.సత్తిబాబు, కోటేశ్వరరావు, ఆశ వర్కర్ల నాయకులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గం బ్లాకు-2 కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షుడిగా

# దోమ్మేటి రమణారావు నియామకం



గాజువాక: నియోజకవర్గం బ్లాకు-2 కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా గాజువాక నియోజకవర్గం జీవియంసీ 51వ వార్డు ప్రాంతానికి చెందిన శెట్టి బలిజ, గౌడ, సంక్షేమ సంఘం కార్యవర్గసభ్యులు దోమ్మేటి రమణారావు నియమితులయ్యారు. గాజువాక నియోజకవర్గ పరిశీలకులు తమ్మినాయుడు, వర్మ సమక్షంలో జరిగినవార్డు కమిటీ ఎన్నికలలో దోమ్మేటికి ఈ పదవి వరించింది. గాజువాక నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టీ సమన్వయకర్త మంత్రి రాజశేఖర్ చేతులుమీదుగా నియామక ఉత్తర్వును దోమ్మేటికి అందజేసారు. ఈ మేరకు గురువారం జీవియంసీ 51 వార్డు నెల్లిముక్కులో శెట్టిబలిజి గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పంపాన అర్జునరావు, అధ్యక్షులు నెల్లి సాధురావు కార్యవర్గ సభ్యుల సమక్షంలో దోమ్మేటి రమణారావును ఘనంగా సన్మానించారు. శాలువకప్పి, పుష్పగుచ్ఛాన్నిచ్చి, పూలమాలలను మెడలో వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారిశ్రామిక వేత్త, ఎవికె విద్యాసంస్థల అధినేత పంపాన అర్జునరావు పాల్గొని మాట్లాడుతూ అంకిత భావం, సేవాగుణం ఉన్నవారికి పదవితనంతట తానే వెతుకొని వస్తుందని అన్నారు. ఈ పదవికి ఎన్నికైన దోమ్మేటిని అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. కష్టబడే మనస్తత్వం ఉన్న దోమ్మేటికి భవిష్యత్‌లో మరిన్ని పదవులు వరించాలని కోరారు. బ్లాకు-2 కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు దోమ్మేటి రమణారావు మాట్లాడుతూ ఈ పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. కాంగ్రేస్‌పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని, అలాగే ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన అధిష్టానానికి, గాజువాక నియోజకవర్త సమన్వయ కర్త మంత్రి రాజశేఖర్‌కు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అండిబోయిన అప్పారావు, బత్తిన పరదేశి, సంజీవరావు, కడవల తాతబ్బాయి, అండిబోయిన రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 'వాసవీ వనిత' వారోత్సవాలు

## జర్నలిస్ట్ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌కు ఘన సత్కారం



విశాఖపట్నం : వాసవీ వనిత కెసిజిఎఫ్ వైజాగ్ ఫెమినా మహిళా సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు నిర్వ హించిన వాసవీ వనిత వారోత్సవాలు దొండపర్తి డిఆర్ఎం ఆఫీస్ ఎదురుగా గల ప్రముఖ హోటల్‌లో ఘనంగా ముగిశాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా వాసవీ అంతర్జాతీయ స్థాయి మాజీ అధ్యక్షులు ఆరిశెట్టి శ్రీరామ్మూర్తి హాజరైనారు. అనంతరం ఆయన సంస్థ సభ్యు లనుద్దేశించి ప్రసంగిస్తూ గత వారం రోజులుగా విశాఖ మహానగరంలో వివిధ ప్రాంతాలలో సేవా కార్యక్రమా లను నిర్వహించిన వాసవీ వనిత కెసిజిఎఫ్ వైజాగ్ ఫెమినా మహిళా సభ్యులను ప్రశం సించారు. సంస్థ అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి గత వారం రోజులుగా సంస్థ తరపున నిర్వహించిన సేవా కార్యక్రమా లను తెలిపారు. జర్నలిస్టేను పురస్కరించుకొని జర్నలిస్ట్‌గానే కాకుండా విశాఖ నగరానికి చెందిన వివిధ ఆలయాలకు ధార్మిక సంస్థలకు నిస్వార్థంగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌ను సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. అనం తరం అక్కయ్యపాలెం అబిద్‌నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద మహిళ తులసమ్మకు బ్రతుకుతెరువు నిమిత్తము కొత్త వెట్ గ్రైండర్‌ను అందజేశారు. ఈ కార్య క్రమంలో సంస్థ కార్యదర్శి బి.వి.పద్మావతి, కోశాధికారి వంకా యల సాయినిర్మల, సంస్థకు చెందిన మహిళా సభ్యులు, నగరానికి చెందిన సేవా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కానిస్టేబుల్ నియామకాలకు

# దరఖాస్తులు ఆహ్వానం


సెట్విస్ సిఇఒ సిరి

నర్సీపట్నం : రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్‌లో 19952 కానిస్టేబుల్ నియామకాలకు స్త్రీ, పురుష అభ్యర్థుల నుండి భారతీయ రైల్వే మంత్రిత్వశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్విస్ సిఇఒ అట్టాడ సిరి తెలిపారు. మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఛీఫ్ సెక్యూరిటీ కమిషనర్, నార్త్ ఈస్ట్ రైల్వే, గోరఖ్‌పూర్ వారు జారీ చేసిన ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ నెం.01/2017లో సదరు నియామకాలను సంబంధించి వయస్సు, విద్యార్హతలు, శారీరక దారుడ్యం, దరఖాస్తు విధా నం, పరీక్ష రుసుము ఇతర వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. 10వ తరగతి, తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండి 01.07.1992 నుండి 01.07.1999 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. దరఖాస్తును ఆన్‌లైన్ www.indianrailways.gov.in వెబ్‌సైట్ ద్వారా 14.10.2017 లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆసక్తి, అర్హతలు గల విశాకపట్నంజిల్లాకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరెన్ని వివరాలకు 0891 2558291నకు సంప్రదించాలని సూచించారు.

# అంగన్వాడీల అభివృద్ధికి పంచాయతీ నిధులు

## 14వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు

కొయ్యూరు : అంగన్వాడీ కేంద్రాలకు అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. త్వరలో పంచాయతలకు విడుదల కానున్న 14వ ఆర్థిక సంఘం నిధులను అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు ఖర్చు చేయవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా అమృతహస్తం కింద ఆహారం వండి పెట్టేందుకు వంట పాత్రలను పంచాయతీ సమకూర్చాలి. అలాగే విద్యుత్ సౌకర్యం కల్పించాలి. శిధిల భవనాలకు మరమ్మత్తులను చేయించాలి. ఇందుకు 14వ ఆర్థిక సంఘం నిధులు నుంచి నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కింది. ప్రభుత్వ ఆదేశాలను అనుగుణంగా మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి అవసరమైన వసతులపై పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించారు. తొలుత అంగన్వాడీ భవనాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. రెండో విడతలో శిధిల భవనాల మరమ్మత్తులకు చర్యలు తీసుకోనున్నారు. అలాగే కేంద్రాల వద్ద మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పనపై సర్వే జరుపుతున్నారు.

## ఈనెల 10న పెందుర్తిలో

# నియోజకవర్గస్థాయి బూత్ కమిటీల సమావేశం ఏర్పాటు

### అన్నంరెడ్డి అధీప్‌రాజ్


సమావేశంలో మాట్లాడుతున్న అన్నంరెడ్డి అధీప్‌రాజ్

సబ్బవరం: ఈనెల 10వతేదీన పెందుర్తి శాంతి కల్యాణ మండపంలోని నియోజకవర్గస్థాయి వైసీపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించబడునని అన్నంరెడ్డి అధీప్‌రాజ్ తెలిపారు. మండలంలో వున్న వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెందుర్తి శాంతి కల్యాణ మండపంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఒక టీం అన్నది మాకు సహాయం చేయడం తప్పా మా పై అజమాయిషీ చేయడం లేదని బదులిచ్చారు. సబ్బవరం మండలంలో 256 బూత్ కమిటీలకు గాను 225 కమిటీలను నియమించడం జరిగిందని, మిగతా మండలంలో పూర్తిస్థాయి కమిటీలను నియమించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నవరత్నాల గురించి వివరించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు.

ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి అచ్చింనాయుడు, కొటాన వెంకటరమణ, తుంపాల అప్పారావు, మళ్ల కోటి, పరవాడ రమణ, టి.శేఖర్, సింగంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామన్న చెరువులో

# గంగమ్మతల్లికి జలసిరికి హారతి



సింహాచలం: 72వ వార్డు పరిధిలో లండగరువు, విజినిగిరిపాలెం, అడివివరం గ్రామాలలో పంటలు పండాలన్నా, మన వార్డు ప్రజల యొక్క బట్టలు చాకలి ఉతకాలన్నా వర్షాధారజలమే ముఖ్యం. వర్షాలు బాగా పడి రామన్న చెరువు నిండితేనే ఆ నీరుతో రైతులు పంటలు పండిస్తారు.

చాకలి బట్టలు ఉతుకుతారు. ఇది ఇలా ఉంటే పంచగ్రామాల భూసమస్య మొదలుకొని ఈరోజు వరకు హుదూద్ పంట నష్టపరిహారం తప్పా మరి ఏ ఇతర ప్రభుత్వ ఫలాలు అందడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి వరి ఉడుపులు సమయం కాబట్టి సబ్సిడీ మీద ఎరువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ పంచగ్రామాల భూ సమస్య పరిష్కారం కావాలని...

గంగమ్మతల్లిని పూజిస్తూ గురువారం రామన్న చెరువులో గంగమ్మతల్లికి జలసిరికి హారతి కార్యక్రమం చేపట్టారు.

# రెండేళ్ల పాపకు రక్తహీనత



రక్తహీనతతో బాధపడుతున్న గిరి బాలికను ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

కొయ్యూరు : మండలంలోని బూదరాళ్ల పంచాయతీలోని ముకుడుపల్లి గ్రామానికి చెందిన గడుతూరి కుమారికి రెండు సంవత్సరాల కుమార్తె రక్తహీనతతో బాధపడుతున్నట్లు రాజేంద్రపాలెం వైద్యాధికారి ప్రసన్న తెలిపారు. ఈ పాపకు గతంలో జ్వరం రావడంతో రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాపకు వైద్యాధికారి రక్త పరీక్షలు చేయించడంతో మూడు గ్రామాల రక్తం మాత్రమే ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని వైద్యాధికారి ప్రసన్న తెలిపారు.

## గౌరీలంకేష్ హత్యకు వ్యతిరేకంగా

# పరవాడ జర్నలిస్టుల నిరసన



పరవాడ : సీనియర్ జర్నలిస్టు గౌరీలంకేష్ హత్యకు వ్యతిరేకంగా గురువారం పరవాడ ప్రెస్ క్లబ్ వద్ద పరవాడ జర్నలిస్టులు నిరసన తెలియపరిచారు. అనంతరము ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు లాలంకృష్ణ మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ స్పృహను పెంపొదిస్తూ తన రచనలు, కార్యక్రమాలు ద్వారా కృషి చేస్తున్న సీనియర్ పాత్రికేయురాలు హేతువాది గౌరీలంకేష్ అతి కిరాతకంగా హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారునాయుడు, బొండాశంకర్, దుద్దుపూడి ప్రకాశ్, పల్లిశ్రీను, అర్.శ్రీను, అర్.గోపి, పి.సోమునాయుడు, రవి, బి.గోపి, మోహన్, ఎమ్.డి.రాజు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారులకు

# ఇచ్చే ఎక్స్‌గ్రేసియాపై విచారణ



అచ్యుతాపురం: సముద్రంలో గల్లంతైన మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేసియాపై గురువారం పూడిమడకలో ఆర్‌డిఓ, ఫిషరీస్ ఎడి, సిఐ విచారణ జరిపారు. వివరాల్లోకి వెళ్తే మూడు సంవత్సరాల క్రితం పూడిమడక గ్రామానికి చెందిన మత్స్యకారులు చోడిపల్లి దేముడు, గనగల్ల తాతయ్య చేపల వేట నిమిత్తం కాకినాడకు సమీపంలో ఉన్న భైరవపాలెం సముద్రంలో ఎపి/వి3/ఎమ్ఓ/154 బోట్లో 5 గురు మత్స్యకారులతో కలిసి వేటకు వెళ్లారు. వేట చేస్తున్న సమయంలో అలల ఉధృతికి పడవ బోల్తాపడి ఇద్దరు మత్స్యకారులు గళ్ళంతయ్యారు. వీరిలో 5 గురు మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. గల్లంతైన వారి ఆచూకీ తెలియలేదు. అయితే గల్లంతైన దేముడు, తాతయ్యల మృత దేహాలు దొరక్క పోవడంతో డెత్ సర్టిఫికేట్ లేని కారణంగా మృతుల కుటుంబ సభ్యులకు ఇప్పటి వరకూ ఎటువంటి ప్రభుత్వ సహాయం అందలేదని అదికారులు తెలిపారు. ప్రభుత్వ సహాయం అందజేయాలంటే గల్లంతైన మత్స్యకారుల విషయంలో ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా అందించే విషయమై జిఓ నెం: 54తో ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీలో ఆర్‌డిఓ, డిఎస్‌పి, ఫిషరీస్ ఎడి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ గురువారం పూడిమడకలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులతో, గ్రామ పెద్దలతో విచారణ చేపట్టారు. విచారణ చేసి మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేసియా అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ తెలిపింది.కాగా మృతుల కుటుంబాలు మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూసు న్నా మని విలేకర్ల



వద్ద ఆవే దన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సహాయం అందించేలా చూడాలని బాది తులు కోరారు. కుటుంబాన్ని పోసించే వారు సముద్రంలో గల్లంతవడంతో మృతుల కుటుంబాలు జీవనోపాది లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు వాపోయారు.

# సేఫ్టీ డ్రైవింగ్‌పై అవగాహన


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సిఐ సింహాద్రినాయుడు

నర్సీపట్నం : నర్సీపట్నం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సెఫ్టి డ్రైవింగ్ అనే అవగాహన కార్యక్రమం నర్సీపట్నంలోని రామారావుపేటలోని కొప్పర్తి రామారావు ప్లాజా భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గన్న టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు మాట్లాడుతూ ఎంతో బాధ్యతగా నడవాలని, ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్మట్ తప్పనిసరిగా ధరించాలని, లైసెన్సు లేకుండా ఎవరూ వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా రేష్‌డ్రైవింగ్ చేయరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని గుర్తించాలన్నారు. తప్పుడు డ్రైవింగ్ వల్ల బంగారు భవిష్యత్ దెబ్బతింటుందన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు వంగేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ నర్సీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. దీనిలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అవయవధాన ఆర్గన్ డోనేషన్‌ప్రోగ్రామ్ చైర్మన్ భేతిరెడ్డి విజయ్‌కుమార్ మాట్లాడుతూ మానవత్వంతో అవయవదానం చేస్తే మీరు మరణించిన తర్వాత కూడా 8 మంది పున:జన్మ ఇస్తారన్నారు. అవయవదానం అంటే బ్రెయిన్‌డెడ్ స్థితిలో ఉన్న మనిషి నుంచి అవయవాలు సేకరించి ప్రాణప్రాయ స్థితిలో ఉన్న మరో రోగికి వాటిని అమర్చడాన్ని అవయవదానం ఉంటారన్నారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కూడా ప్రమాణపత్రంపై సంతకం చేయవచ్చు నన్నారు. అనంతరం కళాశాలలో లైసెన్సులు కలిగిన విద్యార్థులకు హెల్మెట్‌లను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సిఐ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ సుతాపల్లి శ్రావణ్, పి.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, శేఖర్, పి.సుమ, కళాశాల అధ్యాపకులు సింహాచలం, సత్యనారాయణ, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**
KOMMOJU
RAJ KUMAR
Date of Birth 23/08/1991
S/o. K.LAKSHMANA
KUMAR
అను నేను సీతమ్మపేట నుండి మద్దిలపాలెం వెళ్తుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది.
Passport No:
K5113624
బాండ్ పేపర్లు దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
Cell No: 9030163160

# సొసైటీ మంచినీటి చెరువులో రొయ్యలసాగు

యానాం : కనకాలపేట ఎస్సీ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ భూముల్లో మంచినీటి చెరువులో రొయ్యల సాగు కొనసాగుతుంది. గురువారం సాయంత్రం గోదావరి ఏటిగట్టు లంక భూముల్లో కనకాలపేట, భీమ్ నగర్ గ్రామాల దళితులకు ప్రభుత్వం ఉచితంగా భూమిని పంపిణీచేసింది. ఈ భూములలో రెండు పంటలు పండించేవిధంగా ఒక మంచినీటి చెరువును ఏర్పాటుచేశారు. ఈ సొసైటీ భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు రప్పించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో పైపులైన్ పనులు జరుగుతుంటే చెరువులవద్ద నున్న మంచినీటి చెరువును కొందరు దళిత రైతులు మూడు సంవత్సరాలుగా రొయ్యల సాగుకు కనకాలపేట గ్రామానికి చెందిన వ్యక్తికి లీజుకు ఇచ్చారు. హెక్టార్ భూమికి ఏడాదికి రూ. 50 వేలు చొప్పున లీజుకు అంగీకరించారు. అయితే ఈ వ్యవసాయ భూములకు మురుగు కాలువ నుండి వచ్చే నీరును తోడుకొని రైతుల సాగుచేస్తున్నారు. గోదావరిలో రొయ్యల సాగు చేసుకొవడానికి అనుమతులు లేకపోయినప్పటికీ రొయ్యల సాగు మూడు సంవత్సరాలుగా చేయడం విశేషం. గోదావరి వెంబడి ఎటువంటి రొయ్యలసాగు చేయకూడదని ఏటిగట్టు అవతల 200 మీటర్ల లోపు రొయ్యలసాగు చేయకూడదని సుప్రీంకోర్టు నిబంధన ఉన్నప్పటికీ అక్వా దళారులు వీటిని పట్టించుకోకుండా యదేచ్ఛగా సాగుచేస్తున్నారు. మంచినీటి చెరువును ప్రొక్లేన్‌తో లోతుగా తవ్వుతుండగా రెవెన్యూశాఖ అధికారులు చెరువు వద్దకు చేరుకొని ప్రొక్లెన్ అక్కడ నుండి తరలించి చెరువుల పనులు నిలిపివేశారు. ఈ ఘటన పై పరిపాలనాధికారి చెరువును లీజ్‌కు ఇచ్చిన వారిపైనా, తీసుకున్నవారిపైనా కేసు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# పంపా సరోవరంలో జలసిరికి హారతి



పంపాసరోవరంలో హారతులిస్తున్న యనమల.కృష్ణ

అన్నవరం : తూగో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొండదిగువన ఉన్న పంపా సరోవరంలో రాష్ట్ర ప్రభుత్వం 3 రోజుల పాటు నిర్వహించతలపెట్టిన జలసిరి హారతి కార్యక్రమంలో భాగంగా పంపా నదికి పూజలు నిర్వహించి హారతులు ఇచ్చిన తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ యనమల కృష్ణుడు , కార్యక్రమం లో పాల్గొన్న ఇరిగేషన్ ఇఇ జగన్ మోహన్ రావు, డిఇ.శేషగిరిరావు ,దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు యడ్ల బేతాలుడు పంపా రిసర్వాయర్ నీటి సంఘం అద్యక్షులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11నుండి ఇంటింటికి టి.డి.పి. కార్యక్రమం



భీమిలి : గురువారం భీమిలిలో మంత్రి వర్యులు గంటా శీనువాసరావు కాంపు ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల పదకొండు నుండి ఇంటింటికి టి.డి.పి. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఆరోజు బండ్లు ర్యాలీతో వెలుతూ ప్రతీ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఫెక్సీలో వుంచాలని ప్రతీ కార్యకర్త ఇంటి పైన పార్టీ జెండాను ఎగరవేయాలని అన్నారు. ఇందులో భీమిలి జోన్ టి.డి.పి అధ్యక్షులు గంటా నూకరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం తల్లిదండ్రులపై దౌర్జన్యం

రావులపాలెం: మండల పరిధి కొమ రాజులంకకు చెందిన మోటుపల్లి శేషారత్నం భర్తతో ఇంట్లో ఉన్న సమయంలో తన కుమారుడు మోటుపల్లి ధనపుల్లయ్య, కోడలు శాంతికుమారి, బంధువు ఉప్పులూరి వెంకన్నతో కలిసి తనపై దాడి చేసినట్లు మోటుపల్లి శేషారత్నం ఫిర్యాదు చేసిందని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు.

ఎస్సై తెలిపిన వివరాలిలావున్నాయి. మోటుపల్లి శేషారత్నంకు చెందిన ఆస్థిని తన కుమారుడు పేర వ్రాయాలని నానా దుర్భాషలాడుతూ తనను కొట్టి వేధించడమే కాకుండా ఆస్థి తన కుమారుడు పేర వ్రాయకపోతే చంపుతామంటూ బెదిరించి నట్లు బుధవారం రావులపాలెం పోలీసు స్టేషన్‌లో శేషారత్నం ఫిర్యాదు చేసిందని తెలిపారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై సిహెచ్. విద్యాసాగర్ తెలిపారు.

# బాలయోగి నగర్‌లో అన్నదానం

యానాం : వినాయకచవితి పర్వదినం వైభవంగా ముగిసిన సందర్భంగా జిఎంసి బాలయోగి నగర్‌లో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం బాలయోగి నగర్‌లో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ముఖ్యఅతిధిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే సహపంక్తి భోజన కార్యక్రమంలో ఆయన ప్రజలతోకలసి భోజనం చేశారు. గ్రామపెద్దలు, మహిళా సంఘ సభ్యులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. ప్రతియేటా వినాయచవితి సందర్భంగా ఈ కార్యక్రమం గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి యానాం పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైవింగ్ లైసెన్సు లేకుండా బండి నడిపితే నేరం - సిఐ

పెద్దాపురం : ద్విచక్ర వాహనాలు నడిపే చాలమందికి డ్రైవింగ్ లైసెన్సు ఉండటంలేదని తనిఖీ సమయంలో పట్టబడకూడదని వేగంగా వెళ్ళడంవలన ప్రమాదాల బారినపడుతున్నారని, సిఐ వీరయ్యగౌడ్ అన్నారు. లైసెన్సు లేకుండా వాహనం నడపడం నేరమని తెలిసికూడా తల్లిదండ్రులు తమ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం కూడా నేరమని సిఐ అన్నారు. పెద్దాపురం సర్కిల్ పరిధిలో గల మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాల సంఖ్య తగ్గిందని అన్నారు. పెద్దాపురం పట్టణంలో దర్గా సెంటర్, మెయిన్‌రోడ్డులలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి కృషిచేస్తున్నామని కొంత సిబ్బంది కొరత కారణంగా సకాలంలో చర్యలు తీసుకోలేకపోతున్నామని, ట్రాఫిక్ సమస్య తప్పకా పరిష్కరించగలమని సిఐ వీరయ్యగౌడ్ అన్నారు.

# ఆశవర్కర్ల ఆందోళన

పెద్దాపురం : కనీస వేతనాలు అమలుచేయ్యాలని కోరుతూ పెద్దాపురం కాండ్రకోట, పువివేరు, పిహెచ్‌సి పరిధిలో గల ఆశవర్కర్లు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సంఘ నాయకులు సీతాలీలావతి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం దారుణమని అన్నారు. తమ సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, రమణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు గౌరీ లంకేష్‌ను హత్యకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి

గాజువాక: జర్నలిస్టు గౌరీ లంకేష్‌ను హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని గాజువాక సంపత్ వినాయక ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అషోసియోషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంపత్ వినాయక ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అషోసియోషన్ గౌరవ అధ్యక్షులు బాటాశ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ దారుణ హత్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజాసంక్షేమం కోసం బాధ్యతకలిగి, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న పత్రికా ప్రతినిధులను కాపాడవలసిన బాద్యత ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోకార్మికులు, పుట్‌పాత్ కార్మికులు, కళాసీలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలుకలను సమర్ధవంత నివారణకు సామూహికంగా మందు పెట్టాలి

ఆలమూరు : రైతులందరూ వరిచేలల్లో సామూహికంగా ఎలుకలు మందు పెట్టడం ద్వారా ఎలుకలను సమర్ధవంతంగా నివారించవచ్చునని ఏడిఏ సిహెచ్‌కెవి చౌదరి, ఏఓ కెవిఎన్ రమేష్ కుమార్‌లు తెలిపారు. మండల పరిధిలో పినపళ్ల, కలవచర్ల, పెనికేరు, నవాబుపేట గ్రామపంచాయితీ కార్యాలయాలు వద్ద గురువారం ఆయా గ్రామసర్పంచ్‌లు కొత్తూరి వీరన్ననాయుడు, గానుగుల కృష్ణార్జునరావు, కొండేపూడి సత్యవతి, బొక్కా గురుచంద్ర స్వరూప్‌ల అధ్యక్షతన వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరిపంటలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ, ఏఓలు వరిపంటలో ఎలుకలు నివారణకు బ్రోమోడయోలిన్ మందును రైతులు ఎలా ఉపయోగించాలో వివరించారు. నాలుగు గ్రామాలలో 2,325 ఎకరాల వరి విస్తీర్ణమునకు 9.41 కేజీలు బ్రోమోడయోలిన్ మందు ఉచితంగా రైతులకు అందించగా ఆయా గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో నూనె, నూకలు రైతులకు ఉచితంగా సరఫరా చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎమ్ డాక్టర్‌బాబు, ఏఈఓ చిన్నం భువనేశ్వరి, ఎంపిఈఓ లు శ్రీలక్ష్మి, మనోహర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్రీవిఘ్నేశ్వర వాడ బలిజ సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో

# అన్నసంతర్పణ కార్యక్రమం



విశాఖపట్నం : కొబ్బరితోట ఏరియా శ్రీవిఘ్నేశ్వర వాడబలిజ సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గురువారంనాడు వినాయకచవితి ముగింపు సందర్భంగా సంఘం ప్రెసిడెంట్ బొడ్డు తాతారావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయం మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం మద్యాహ్నామే కాకుండా రాత్రికి కూడా ఏర్పాటుచేయడం జరిగిందని ఇందులో 20 రకాల వంటకాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 2000 మంది హాజరై స్వామివార ప్రసాదం స్వీకరించారని ఈ గొప్ప సేవా కార్యక్రమం సంఘం వారు ప్రతిఏడాదిలాగే ఈ ఏడాది కూడా నిర్వహించడం ఎంతో అనందంగా ఉందన్నారు. ఈ మహా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరయినారు. ఈ సందర్భంగా భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బొడ్డుతాతారావు, వైస్ ప్రెసిడెంట్ గంటా శ్రీను, సెక్రటరీ ఎం. అప్పన్న మరియు పొలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా ఫౌండేషన్ కోర్సు

భీమునిపట్నం : భీమునిపట్నంలో గల స్థానిక జి.వి.ఎం.సి. పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అకాడమిక్ సిఎఫ్‌సి కో-ఆర్డినేటర్ ఆర్. శోభారాణి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలో కేరియర్ ఫౌండేషన్ కోర్సులను మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. మున్సిపల్ పాఠశాలలో చదువుకునే ప్రతీ విద్యార్ధికి బంగారు భవిష్యత్ ప్రాథమిక స్థాయి నుంచి సాధారణ విద్యా బోధనతో పాటు ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం ఈ కోర్సును అమలుచేస్తుందని అన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు కూడా సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని బాధ్యాయతంగా బోధన చేయాలని కోరారు. తరగతిగదులు ఏర్పాటు గురించి మౌలిక వసతులు గురించి చర్చించారు. బ్యాంక్ కాలనీ, డెక్కతిపాలెం, మామిడిపాలెం, తదితర పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో ఆంగ్లమధ్యమం అమలు అవుతున్న విధానం చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ కో - ఆర్డినేటర్ వై. ప్రతాప్‌సింగ్, పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సింహాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు చట్టాలు తేవాలి

## - జర్నలిస్ట్ సంఘ నాయకులు




కంచరపాలెం : జర్నలిస్టుల రక్షణ కు సంబంధించి చట్టాలు తేవాలని వివిద జర్నలిస్టు సంఘ నాయకులు డిమండ్ చేశారు . ఈమేరకు ఇటి వలే జరిగిన బెంగుళూరులో మహిళ ఛానల్ జర్నలిస్టు గౌరీ లంకేష్ హత్యకు నిరసనగా యూజేఎఫ్ జర్నలిస్టు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్.ఏ.డీ కొత్తరోడ్డు కూడలి వద్ద కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించరు .కార్యక్రమంలో ఎపియు డబ్ల్యూ జే రాష్ట్ర కౌన్సల్ సభ్యులు రాము ,యూజేఎఫ్ అధ్యక్షులు వర్మ పాల్గొని మహిళ జర్నలిస్టు హత్యకు నిరసనగా కొవ్వత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మహిళ జర్నలిస్ట్ హత్యను తాము తీవ్రంగా కండిస్తునామన్నారు .జర్నలిస్టుల రక్షణకు చట్టాలు చేయవలసిన అవసరం ఎంతైనా వుందని ఆవిధంగా ప్రభుత్వాలు చొరవచూపాలని కోరారు .గౌరీ లంకేష్ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సామజిక వేత్త అన్నారు .మూడ నమ్మకాలకు వ్యతిరేకిగా అనేక కధనాలను ప్రచురించారని ఆదివాసీలు, గిరిజనుల హక్కుల కోసశీ ఆమే క్రియాశీలకంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు .ఆమే హత్యకు కారకులైన వారిని శిక్షించి పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు . కార్యక్రమంలో ఎపియు డబ్ల్యూ జే పెందుర్తి డివిజన్ కార్యదర్శి రవి, మిడియా ప్రతి నిధులు రమణ, సత్యనారయణ వివిద పత్రిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# విగ్రహం ధ్వంసం కేసులో నల్గురు అరెస్టు

తాళ్లరేవు : 216 జాతీయ రహదారిలో రవి జూనియర్ కళాశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసులో నల్గురుని అరెస్టు చేసినట్లు రాంచంద్రపురం డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కోరంగి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం ఘటనపై అన్ని కోణాల నుండి దర్యాప్తు జరుగుతుందని అలాగే విగ్రహం ధ్వంసం, క్రికెట్ బెట్టింగ్, కళాశాలలో పాలాభిషేకం ఘటనలపై సంబంధితులను విచారిస్తున్నామన్నారు. ఈ ఘటనలో ఐపోలవరం ఎస్ఐ క్రాంతికుమార్‌పై వచ్చిన ఫిర్యాదుమేరకు అమలాపురం డిఎస్పీ విచారణచేపట్టారన్నారు. అనుమానితులు మరియు నిందుతులు పోలినాటి మణికంఠస్వామి, తాళ్ళూరి దుర్గామలేశ్వరరావు, రవి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ పి. ఉమామహేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సలాది సూర్యానారాయణమూర్తి అరెస్టుచేసి వీరిని కాకినాడ కోర్టుకుతరలించనున్నామన్నారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ పవన్ కిశోర్, కోరంగి ఎస్ఐ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

**నిరసన తాత్కాలికంగా విరమణ**

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం ఘటనలో నల్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొవడంతో దళితులు నిరసనను తాత్కాలికంగా విరమించారు. గురువారం ఉదయం అనేక గ్రామాలనుండి దళితులు రిలే నిరాహారదీక్ష శిబిరానికి చేరుకొని రొడ్డుపైనే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచదేశాలు అంబేద్కర్ అశయాలను అనుసరిస్తుంటే అగ్రవర్ణ కులాలకు చెందినవారు అంబేద్కర్ విగ్రహాలపై తరుచు దాడులుచేస్తున్నా వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఓట్లుకోసం దాడులుచేసేవారి జోలికి వారు వెళ్ళటంలేదని 20 శాతం ఓటింగ్ ఉన్న అగ్రవర్ణకులాలు రాజ్యాధికారం చేపడుతుంటే స్వాతంత్ర్యం సిధించి 69 సంవత్సరాలు గడిచినప్పటికీ 60 శాతం ఉన్న బడుగు, బలహీన మైనారిటీ వర్గ ప్రజలు నేటికీ రాజ్యాధికారం చేపట్టకపోవడమే ఈ దాడులకు ప్రధాన కారణం అన్నారు. దోషులను అడ్డదారుల్లో ప్రభుత్వాలు రక్షిస్తున్నాయంటూ మండల దళిత యునేటెడ్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దడాల జగదీశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి. జి. ప్రసాద్‌బాబు, బి. వేణుగోపాల్, డి. సత్యనారాయణ, పలువురు తమ నిరసనలు తెలియజేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహ ధ్వంసం ఘటనపై జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించనున్నామన్నారు. ఈ ఆందోళనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘీభావం తెలిపిన నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారిపై వంటావార్పుకార్యక్రమం చేపట్టడంతో వాహనాల రాకపోకలను యానాం మీదుగా పోలీసులు తరలించారు. దీంతో రవి జూనియర్ కళాశాల పరిసరం జనసందోహంతో నిండిపోయింది.

# సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకం

## - డి.వై.ఈ.ఓ సూర్యప్రకాశరావు



ఆలమూరు : సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకమని రామచంద్రపురం డివిజన్ డివైఈఓ కె.సూర్యప్రకాశరావు అన్నారు. మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.వి.ఆర్.బాపూజీ అలాగే మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన గొలుగూరి భాస్కరరెడ్డి, ఎస్.సత్యవేణి, ఎమ్.హరి, బి.ఎన్.మూర్తి, ఎన్.లక్ష్మి, కె.ఎస్.ఎన్.మూర్తిలతో పాటు రాజమండ్రి ఇన్నర్ వీల్ క్లబ్ నేషనల్ బిల్డర్ అవార్డు గ్రహీత నామాల కృష్ణమోహన్‌లకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాతి బుజ్జి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డివైఈఓ రాజేశ్వరరావులతో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ చదువునేర్పి, క్రమశిక్షణగల మంచి భవిష్యత్తుని కల్పిస్తున్న ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ అవార్డు గ్రహీతలు అయిన ఉపాధ్యాయులకు పూలమాలలు, మెమెంటోలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి కాశీవిశ్వనాథ్, జెడ్.పి.టి.సి. దండంగి మమత రామారావు, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదర సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, మాజీ జెడ్‌పిటిసి రామానుజుల శేషగిరిరావు, టిడిపి మండల అధ్యక్షులు సిద్ధిరెడ్డి పెద్దకాపు, తహశీల్దార్ కె.పద్మావతి, ఇటీవల పదవీ విరమణ చేసిన ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు, పశుసంవర్ధకశాఖ ఏడిఏ డా॥ ఓ.రామకృష్ణ, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, పలు ఉపాధ్యాయ సంఘనాయకులు వై.వి.వి.రమణ, పి.వి.జి.ఎస్.ఎన్.మూర్తి, అడపా శ్రీనివాసరావు, జి.ఎస్.చక్రవర్తి, అద్దరి శ్రీనివాసరావు, ఎం. రాజగోపాల్, జి.వీరబ్రహ్మం, కర్రి సాయిబాబు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## జై లవకుశలో నాలుగో పాత్రలో
# అదరగొట్టిన ఎన్టీఆర్!




ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ త్రిపాత్రాభినయంలో నటిస్తున్న చిత్రం జై లవకుశ. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లో నిర్మితమైన ఈ చిత్రానికి దర్శకుడు బాబీ. అయితే ఈ సినిమా సెట్స్ లో బాబీ నామమాత్రపు పాత్ర పోషించాడని సమాచారం. సెట్స్‌లో చిత్రానికి సంబంధించిన అన్ని వ్యవహారాలు అన్నతమ్ములు తారక్, కళ్యాణ్ రామ్ లే చూసుకున్నారని తెలిసింది. జైలవకుశ చిత్రానికి కథ బాబీ అందించగా... స్క్రీన్ ప్లే కోన వెంకట్ సమకూర్చారు.

కాగా ఈ చిత్రానికి మిగతా ప్లానింగ్ అంతా జూనియర్ ఎన్టీఆర్ కనుసన్నల్లోనే సాగిందని ఫిలింనగర్ వర్గాల కథనం. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ యంగ్ స్టార్ట్స్ లో బెస్ట్ ఫెరార్మెర్ గా పేరున్న ఎన్టీఆర్... ఈ చిత్రంలోని మూడు పాత్రలకు ఎన్టీఆర్ జీవం పోసినట్లు నటించాడట. అయితే జై లవకుశ చిత్ర దర్శకుడి పాత్రను దాదాపు ఎన్టీఆర్ తీసుకోవడంతో ఈ చిత్రం విడుదలైన తర్వాత వచ్చే ఫలితానికి కూడా తానే బాధ్యత వహించేంతంగా ... చిత్ర పనుల్లో లీనమైనట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కెమెరా ముందే కాకుండా... కెమెరా వెనుక కూడా ఎన్టీఆర్ తన ప్రతాపం చూపించాడని తెలుస్తున్నది. ఈ చిత్రానికి సంబంధించి గ్రాఫిక్ వర్క్ చాలా కీలకంగా మారింది. ఈ విభాగంలో కూడా ఎన్టీఆర్ అన్ని తానై వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

దీంతో ఎన్టీఆర్ ఈ చిత్రంలో మూడు పాత్రలకే పరిమితం కాకుండా దర్శకత్వం పరంగా నాలుగో పాత్రను కూడా పోషించారని.. ఫిలిం వర్గాలు పేర్కొంటున్నాయి. ఇకపోతే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మాత్రం చూస్తున్న బాబీ, హిట్ టాక్ వచ్చినా తన అకౌంట్‌లోకి రానంతగా తనను సైడ్ చేశారని వాపోతున్నట్లు ఫిలింనగర్ లో అంతర్గతంగా ఈ టాక్ వినిపిస్తోంది. అయితే ఏది ఏమీ అయినప్పటికీ జై లవకుశ హిట్ సాధిస్తే... ఆ క్రెడిట్ బాబీ ఖాతాలోనే పడుతుందిగా అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

## అదో నరకం.. అర్జున్ రెడ్డి హీరోయిన్



ఇటీవల కాలంలో టాలీవుడ్‌కు కిక్కెక్కించిన చిత్రం అర్జున్ రెడ్డి. శివ తర్వాత ఈ స్థాయిలో ట్రెండ్ సెట్టర్ సినిమా అనే టాక్ సంపాదించుకొన్నది. అర్జున్ రెడ్డి.లో నటించిన హీరో, హీరోయిన్లు విజయ్ దేవరకొండ, శాలిని పాండేకు ప్రేక్షకులు నీరాజనం పడుతున్నారు. హీరోయిన్ శాలిని పాండే వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ కథనం సోషల్ మీడీయాలో సంచలనం రేపుతున్నది. శాలిని తన జీవితంలో పడిన కష్టాలను, నటిగా స్థిరపడే క్రమంలో ఎదుర్కొన్న సమస్యలను ఆ స్టోరీలో పేర్కొన్నారు, వివరాల్లోకి వెళితే.. ఇంజనీరింగ్ చదివే సమయంలోనే సినిమా రంగంలోకి ప్రవేశించాలని భావించింది షాలిని. తల్లిదండ్రుల బలవంతం చేయడంతో చదువును పూర్తి చేసింది, అదే సమయంలో థియేటర్ ఆర్ట్స్ లో శిక్షణ కూడ పొందింది. నటనలో ప్రతిభ చూపడంతో షాలిని కోరికను ఆమె తండ్రి కాదనలేక కొంతకాలం ప్రోత్సహించాడు, కానీ ఓ దశలో సినిమాల వైపు వద్దని కట్టడి చేయడంతో తండ్రితో విభేధించింది శాలిని. తన కల నెరవేర్చుకోవడానికి ఎలాగైనా ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని షాలిని డిసైడ్ అయిందట. ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని బావించింది. ముంబై లో ఫ్రెండ్స్ దగ్గరకు వెళ్ళి వారం రోజుల్లో తిరిగి వస్తా అని చెప్పి ఇక తిరిగి వెనక్కి వెళ్లలేదు. తండ్రి ఎంత బ్రతిమిలాడిన వచ్చి కొట్టి తీసుకొస్తానని బెదిరించిన మొండికేసిందట. తిరిగి రావడం ఇష్టం లేదు నాన్న అని ఈ-మెయిల్ పెట్టిందట.తన కేరీర్ కు అడ్డుపడుతుండట్తో తల్లితండ్రులపై పోలీస్ కేసు పెట్టాలని భావించిందట. పోలీస్ కంప్లయింట్ ఇస్తానని తండ్రి బెదిరిస్తే.. తాను మేజర్ అని తిరిగి, తనను టార్చర్ పెడుతున్నారని రివర్స్ కంప్లయింట్ ఇస్తానని వార్నింగ్ ఇచ్చింది. దీంతో చాలా బాధ పడిన షాలిని తండ్రి ఎప్పటికీ ఇంటికా తిరిగి రావోద్దని స్పష్టం చేశాడట. అలా కుటుంబ సభ్యులకు దూరమైన శాలిని చాలా కష్టాలు పడింది. తన వద్ద ఉన్న కొంత డబ్బుతో ఎలా గడపాలో తెలియక ఓ చిన్న గదిలో ఉందట. డబ్బులు మిగుల్చుకోవడానికి నడిచి వెళ్లడం, ఒక్కోసారి భోజనం మాని వేసిన దాఖలాలు కూడా ఉన్నాయట. అర్జున్ రెడ్డి' సినిమా ఆఫర్ వచ్చిన తర్వాత షూటింగ్ మొదలు కావడానికి ఇంకా సమయం ఉండటంతో డబ్బులు సరిపోలేదట.



జేపీ క్రియేషన్స్ బ్యానర్ లో ధన జమ్ము నిర్మాతగా శ్రీను ఇమంది దర్శకత్వంలో బీటెక్ బాబులు చిత్రం నిర్మించబడింది. సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం 6.06నిమిషాలకు ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార చిత్రం ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా.. వి.వి వినాయక్ గారు మాట్లాడుతూ.. ఇప్పుడే ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. సినిమా కూడా మంచి సక్సెస్ అవ్వాలని, డైరక్టర్ శ్రీను కి ఓ మలుపు అవ్వాలని, నిర్మాతలకు బాగా డబ్బు రావాలని కోరుకుంటున్నానన్నారు. నిర్మాతలు లక్ష్మీ నాయుడు , ధన మాట్లాడుతూ.. సినిమా అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుంది. చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అన్ని సన్నాహాలు చేస్తున్నాం. మా సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నాం అన్నారు. డైరక్టర్ శ్రీను ఇమంది మాట్లాడుతూ.. మా సినిమా యొక్క ప్రచారచిత్రం వి. వి వినాయక్ గారి చేతుల మీదుగా విడుదల అవ్వడమే మా సినిమా సాధించిన మొదటి విజయంగా భావిస్తున్నామని, సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటున్న మా చిత్రం ఈ నెలాఖరులో గానీ, వచ్చే నెల మొదటి వారంలో గానీ విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలియజేశారు. చిత్ర తారాగణంలో నందు, శ్రీముఖి, షకలక శంకర్, రాణి, నావల్ కిషోర్, వైజాగ్ శంకర్, అశ్విని, శౌర్, రోషిణి, మనీషా, తాగుబోతు రమేష్, అలీ, పవిత్రా లోకేష్, వైవా హర్ష, రాకెట్ రాఘవ, పటాస్ ప్రకాష్ సాంకేతిక విభాగంలో సినిమాటోగ్రఫీ - సాయిచరక్ మాధవన్‌ని, సంగీతం - అజయ్ పట్నాయక్, నేపథ్య సంగీతం - శేఖర్ చంద్ర తదితరులు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

## నందుతో శ్రీముఖి రొమాన్స్..

## 'రెడ్డి' పదం వాడటంపై యాంకర్ కామెంట్






'అర్జున్ రెడ్డి' సినిమాకు థియేటర్ వద్ద వసూళ్లు ఎంతబాగా వస్తున్నాయో... అదే స్థాయిలో థియేటర్ బయట వివాదాలు, విమర్శలు కూడా వస్తున్నాయి. సినిమా రిలీజ్ ముందు నుండే వి.హనుమంతరావు ఆందోళన, విడుదలైన తర్వాత కొందరు సినిమాలో బూతులు, అసభ్య పదాలు ఉన్నాయంటూ విమర్శించిన సంగతి తెలిసిందే. ప్రముఖ యాంకర్ అనసూయ కూడా ఇటీవల 'అర్జున్ రెడ్డి' సినిమా మీద ఫైర్ అయింది. సినిమాలో బూతు పదజాలం వాడటం, మహిళలను, అమ్మను కించ పరిచే విధంగా తిట్లు, సీన్లు ఉండటంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా 'అర్జున్ రెడ్డి' సినిమాపై నటి, యాంకర్ శ్రావ్య రెడ్డి ఫైర్ అయ్యారు. ఆమె అభ్యంతరం సినిమాలోని సీన్ల మీదో, అందులో వాడిన పదజాలం మీదనో కాదట. సినిమా టైటిల్ విషయంలోనే ఆమె అభ్యంతరం. టైటిల్‌లో 'రెడ్డి' అనే పదం వాడటంపై ఆమె అసంత ృప్తి వ్యక్తం చేశారు. సినిమా చూస్తున్నపుడు చాలా తక్కువ సందరాల్లో నాకు తలనొప్పి వస్తుంది. అలాంటి తలనొప్పి తెప్పించే సినిమాల్లో 'అర్జున్ రెడ్డి' సినిమా ఒకటి అంటూ సినిమాపై తన అసంత ృప్తిని వెల్లగక్కింది. 'సినిమాలో హీరో పేరు అర్జున్ రెడ్డి దేశ్‌ముఖ్.... అంటే అతడు దేశ్‌ముఖ్. 'రెడ్డి' లకు దేశ్ ముఖ్ అని ఉండదు. అసలు అతడు 'రెడ్డి' కాదు... 'దేశ్‌ముఖ్' అని తెలిపారు. మీరు ఈ సినిమాకు టైటిల్ పెట్టాలంటే అర్జున్ దేశ్‌ముఖ్ రెడ్డి అని పెట్టాల్సింది, అర్జున్ రెడ్డి దేశ్ ముఖ్ కాదు...... ఐ హేట్ ఇట్.'

అంటూ ఆమె వ్యాఖ్యానించారు. ఆ హీరోయిన్ ఫేసుకు..... యుద్ధం చేసేంత, డ్రగ్ ఎడిక్ట్ అయ్యేంత సీన్ లేదు అంటూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన శాలిని పాండేను ఉద్దేశించి..... శ్రావ్య రెడ్డి కామెంట్ చేశారు.

## ప్రతి కుక్కని కంట్రోల్ చేయలేం: నాగబాబు

మెగా బ్రదర్ నాగబాబు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. మనకు నచ్చని అంశాలు కనబడకూడదు, వినపడకూడదు అంటే కుదరదు. మనం ఒక ప్రపంచంలో నివసిస్తున్నపుడు మనకు ఇష్టం లేనివి ఎన్నో జరుగుతుంటాయి..... ఇష్టం లేనివి జరుగకూడదు అనుకోవడం లోనే ఒక కష్టం ఉంది అని నాగబాబు అన్నారు. ఈ ప్రపంచంలో మనకు ఇష్టం లేనివి జరుగుతుంటాయి. మనకు నచ్చనివి జరుగుతుంటాయి. జరిగేది జరుగుతుంది. దానికి ఎలా రియాక్ట్ అవ్వాలో అలా అవుతాం. జరుగకూడదు అనుకోవడానికి ఈ ప్రపంచం మన ఒక్కరిదే కాదు, ఎన్నో కోట్ల జీవరాసుల సమాహారం అని నాగబాబు వ్యాఖ్యానించారు. నాకు రోడ్డు మీద వెలుతుంటే కుక్క అరవడం ఇష్టం ఉండదు. అది అరిస్తే చిరాకు. కానీ దాన్ని మనం ఎక్కడ కంట్రోల్ చేయగలం, బోలెడన్ని పనికిమాలిన కుక్కలు అరుస్తుంటాయి, ప్రతి కుక్కను నేను ఎక్కడ కంట్రోల్ చేయగలను. అరిచే ప్రతి గాడిదను మనం కంట్రోల్ చేయలేం. మనకు ఇష్టం లేనివి వంద జరుగుతుంటాయి అని నాగబాబు అన్నారు. వాటిని పట్టించుకోకుండా నేను ఏం పని చేయాలి, ఎలా పైకి రావాలి, ఎలా అభివ ృద్ధి చెందాలనేదానిపై ద ృష్టి పెడతాను. పాజిటివ్‌గా థింక్ చేస్తాను. అలాంటివేమీ పట్టించుకోను. నా మాటలు మీరు ఎలా తీసుకున్నా ఫర్వా లేదు.... అని నాగబాబు అన్నారు. మా నాన్న గారు బ్రతికుండటం నాకు చాలా ఇష్టం. ఆయన చనిపోయారు. భరించాం, బాధను దిగమింగుకున్నాం, మామూలుగా బ్రతికేస్తున్నాం. ఈవిధంగా నేను ఆలోచిస్తాను. అలాగే మాకు ఇష్టం లేకుండా బోలెడు జరుగుతుంటాయి... అని నాగబాబు అన్నారు. ఈ మధ్య మెగా ఫ్యాన్స్ వీరంగం అని కొన్ని కామెంట్స్ వస్తున్నాయి, సోషల్ మీడియాలో జరుగుతున్న రచ్చపై నాగబాబు స్పందిస్తూ.... వాక్ స్వాతంత్రం ఉంది కాదా అని మనం మాట్లాడితే తప్పులేదు, అలా మాట్లాడేవాళ్లు ఎవరైనా సరే... వారి మాటల వల్ల వచ్చే రెసిస్టెన్స్‌కు కూడా సిద్ధంగా ఉండాలి అన్నారు.



# యూఎస్ ఓపెన్ నుంచి ఫెదరర్ ఔట్



న్యూయార్క్: అత్యధిక గ్రాండ్‌స్లామ్స్ గెలిచిన స్విస్ మాస్టర్, ఐదుసార్లు యూఎస్ ఓపెన్ చాంపియన్ రోజర్ ఫెదరర్ ఈసారి మాత్రం క్వార్టర్‌ఫైనల్ దాటలేకపోయాడు. అర్జెంటీనా స్టార్ జువాన్ మార్టిన్ డెల్ పోట్రో మరోసారి ఫెడెక్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. ఆర్థర్ ఆషె స్టేడియంలో జరిగిన ఈ క్వార్టర్స్ ఫైట్‌లో 7-5, 3-6, 7-6, 6-4తో ఫెదరర్‌పై గెలిచాడు డెల్ పోట్రో. 8 ఏళ్ల కిందట ఇక్కడే స్విస్ మాస్టర్‌పై గెలిచి కెరీర్‌లో ఏకైక గ్రాండ్‌స్లామ్ గెలిచిన డెల్ పోట్రో.. మళ్లీ ఇన్నాళ్లకు ఫెదరర్‌కు షాకిచ్చాడు. దీంతో తొలిసారి యూఎస్ ఓపెన్‌లో ఫెదరర్, నడాల్ ఫైట్ చూడాలనుకున్న అభిమానుల ఆశలు తీరలేదు. ఒకవేళ ఫెదరర్ ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే సెమీస్‌లో నడాల్‌తో పోటీ పడేవాడు. ఇప్పుడు శుక్రవారం జరగబోయే సెమీస్‌లో డెల్‌పోట్రో, నడాల్ ఫైనల్ బెర్త్ కోసం పోటీ పడనున్నారు. ఈ ఏడాది వింబుల్డన్ గెలిచి మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన ఫెడెక్స్.. యూఎస్ ఓపెన్‌లో మాత్రం అంత సులువుగా క్వార్టర్స్ చేరలేకపోయాడు.

తొలి రెండు రౌండ్లలోనూ ఐదు సెట్ల పాటు పోరాడాల్సి వచ్చింది. చివరికి కాస్త గట్టి ప్రత్యర్థి క్వార్టర్స్‌లో ఎదురవడంతో ఫెడెక్స్ సెమీస్ కూడా చేరలేకపోయాడు.

# గౌరీ హత్యోదంతం.. సీసీటీవీలో స్పష్టంగా రికార్డు

బెంగళూరు: సీనియర్ జర్నలిస్టు గౌరీలంకేశ్ హత్యోదంతంలో సీసీటీవీ ఫుటేజ్‌లు కీలకంగా మారాయి. ఆమె నివాసం వద్ద ఉన్న సీసీకెమేరాలు కాల్పులు జరిపిన దుండగులను స్పష్టంగా రికార్డు చేశాయి. హెల్మెట్ ధరించి నడుకుంటూ వచ్చిన దుండగుడు గౌరీలంకేశ్‌పై మూడు రౌండ్లు కాల్పులు జరిపాడు. వెంటనే ఇంట్లోకి పరుగెత్తేందుకు ప్రయత్నించిన ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. కాల్పుల శబ్దం విని బయటికి వచ్చిన పొరుగువారికి ఆమె రక్తపు మడుగులో పడిపోయి కనిపించారు. గేటు, తలుపు వద్ద రెండు సీసీకెమేరాలతో కలిపి ఇంట్లో మొత్తం నాలుగు సీసీటీవీ కెమేరాలు ఉన్నాయని గౌరీలంకేశ్ సోదరుడు ఇంద్రజిత్ లంకేశ్ తెలిపారు. అటు హిందూత్వ గ్రూపులతో పాటు నక్సలైట్ల పైనా సమగ్రంగా విచారణ జరపాలని అధికారులను కోరారు.

నక్సలైట్లను జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు కర్నాటక ప్రభుత్వంతో కలిసి గౌరీలంకేశ్ విస్తృతంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే నక్సలైట్లకు ఆమెకు మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్టు ఓ జాతీయ మీడియా సంస్థ ఉటంకించింది. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులను హెచ్చరిస్తూ నక్సలైట్లు కరపత్రికలు కూడా ముద్రిస్తున్నట్టు ఇంద్రజిత్ ఆరోపించారు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని కొందరు దుండగులు గౌరీలంకేశ్ను కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఇది ప్రజాస్వామ్యాన్ని హత్యచేయడమేనని వ్యాఖ్యానించిన సీఎం సిద్ధరామయ్య... సత్వరమే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు.

# స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం డి.పి.ఆర్ ప్రకారం నిర్మించండి

- కోత్త పాలెం - భగత్ సింగ్‌నగర్ డ్రెయిన్ సక్రమంగా నిర్మించండి
- ఎన్.ఏ.డి - ఎల్.ఐ.సి కాలనీల డ్రెయిన్ సమస్య పరిష్కరించండి
- జివియంసి స్థలాలను పరిరక్షించండి
- ఎన్.ఏ.డి - ఎల్.ఐ.సి కాలనీలను పరిశుభ్రపరచండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని కోత్తపాలెం - భగత్‌సింగ్ నగర్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ను డి.పి.ఆర్ ప్రకారం నిర్మించాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన ఆరవ జోన్ కొత్త పాలెం, ఎన్.ఏ.డి - ఎల్.ఐ.సి కాలనీ, వేపగుంట, ముత్యమాంబ కాలనీ, గొల్లవెల్లిపాలెం లలో పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాలువ ఏర్పాటులో ఎదురైన సమస్యను పరిశీలించి డ్రెయిన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అనంతరం స్థానికుల విజ్ఞప్తి మేరకు పార్క్ నిర్మాణానికి కోరగా ప్రతిపాదనతో బాటు 1/3 కంట్రిబ్యూషన్ చెల్లిస్తే ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు పార్కులు ఏర్పాటు చేస్తారని వివరాలు సమర్పించాలని కోరారు. ఎల్.ఐ.సి కాలనీకి చెందిన పార్కు స్థలం పరిశీలించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం వేపగుంట ముత్యమాంబ కాలనీ నిర్మాణాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఎన్.ఏ.డి -ఎల్.ఐ.సి కాలనీ, పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు.

తొలుత కోత్తపాలెం -భగత్‌సింగ్ నగర్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణం సరిగ్గాలేదని సవరించి నిర్మించాలని, డ్రెయిన్ వాటర్ గెడ్డకు అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. పర్యటనలో యస్.ఇ వేణుగోపాల్, ఆరవ జోనల్ కమిషనర్ ఎన్.శివాజీ, ఏసిపి రామలింగం, ఏ.యం.ఓ.హెచ్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయుడు, ఏ.ఇ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాలూ, తేజస్వీకు సీబీఐ సమన్లు



ఢిల్లీ: రాష్ట్రీయ జనతాదళ్ అధినేత, బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్‌కు సీబీఐ గురువారం సమన్లు జారీ చేసింది. రైల్వే హోటళ్ల కేటాయింపులో అవకతవకలకు పాల్పడిన విషయంలో ఆయన ఈ సమన్లు అందుకున్నారు. సెప్టెంబరు 11న లాలూ సీబీఐ అధికారుల ఎదుట హాజరుకావాల్సి ఉండగా.. మరుసటి రోజు తేజస్వీని అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే గడ్డి కుంభకోణంలో విచారణ ఎదుర్కొంటున్న లాలూ మరిన్ని చిక్కులు ఎదుర్కొంటున్నారు.

2006లో రైల్వేశాఖలో నిర్వహించిన టెండర్లలో అవతవకలు జరిగాయంటూ లాలూపై గతంలో ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో లాలూ రైల్వేమంత్రిగా పనిచేశారు. పూరీ, రాంచిలోని రైల్వేస్‌లో హోటళ్లు నడుపుకొనేందుకు ప్రైవేటు వ్యక్తులకు లాలూ అక్రమంగా టెండర్లు కేటాయించినట్లు సీబీఐ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జులై 7న లాలూ ఇళ్లలో సీబీఐ సోదాలు చేపట్టింది. లాలూ కుటుంబానికి చెందిన 12 ప్రాంతాల్లో సోదాలు చేపట్టి.. పలు కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# 60 మంది ఉపాధ్యాయులకు అవార్డులు

## జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి

హైదరాబాద్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో 60 మందికి అవార్డులు ప్రకటించారు. ఈ నెల 8న జిల్లా పరిషత్‌లో జరిగే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి తెలిపారు. 60 మందిలో 54 మందిని ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేయగా 6 మందిని ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ఎంపిక చేసినట్లు చెప్పారు.



# కామన్‌వెల్త్ పోటీల్లో తెలుగు మెరుపు

బాపట్ల: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో నిర్వహిస్తున్న కామన్‌వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లా బాపట్ల మండలం స్టువర్ట్‌పురానికి చెందిన యువ క్రీడాకారుడు రాగాల వరుణ్ బంగారు పతకం సాధించాడు.

77 కేజీల విభాగంలో క్లీన్‌జర్క్, స్నాష్‌లో మొత్తం 269 కిలోల బరువు ఎత్తి విజేతగా నిలిచి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వరుణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

వరుణ్ విజయంతో స్టువర్ట్‌పురంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు సంబరాలు చేసుకుంటున్నారు.

# గుర్మిత్ గుహ నుంచి రహస్యమార్గం




సిర్సా : రేపిస్టు గుర్మిత్ రామ్ రహీం ఆశ్రమంలోని ఓ అల్మారాలోనుంచి ఓ రహస్య తలుపు ఉండటం చూసిన హర్యానా అధికారులు షాక్ కు గురయ్యారు. హర్యానా రాష్ట్రంలోని సిర్సా కేంద్రంగా ఉన్న ఈ డేరాలో బాలికల అల్మారాలో ఈ రహస్య తలుపును అధికారులు గుర్తించారు. ఈ తలుపు గుండా వెళితే ఆశ్రమం నుంచి గుహలోకి వెళ్లే మార్గాన్ని గుర్మిత్ నిర్మించుకున్నాడని అధికారుల పరిశీలనలో తేలింది. ఆశ్రమంలో బాలికలు నివాసముంటున్న గదిలోకి డేరాబాబా తన గుహ నుంచి రహస్యంగా వచ్చేందుకు ఈ మార్గాన్ని నిర్మించాడని అధికారులు అనుమానిస్తున్నారు. డేరాబాబా ఆశ్రమంలో బాలికలను ఖాళీ చేయించిన అధికారులు వారున్న పెద్ద గదిలోని ఓ అల్మారాను తెరవగా డేరాబాబా రహస్య తలుపు కనిపించింది. డేరాబాబాకు రెండు ఆశ్రమాలున్నాయి. ఒకటి సిర్సా నగరానికి సమీపంలో ఉంది. మరోకటి నగరానికి దూరంగా నిర్మించారు. బాలికల పాఠశాల, స్కూలు ఉన్న ప్రాంతంలోనే కొత్త డేరాను గుర్మిత్ నిర్మించుకొని అక్కడే ఎక్కువ సమయం ఉండేవాడని అధికారుల దర్యాప్తులో తేలింది.

# అల్లూరి గిరిజన మ్యూజియంను త్వరగా ప్రారంభించండి



విశాఖపట్నం: అల్లూరి సీతా రామ రాజు మెమోరియల్ గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న గ్యాలరీలో ప్రదర్శనకు ఏర్పాటు చేయనున్న ఆర్ట్స్, ఆర్టిఫేక్ట్స్ ఇతర ప్రదర్శన వస్తువుల సేకరణకు సంబంధించిన అంశంపై గురువారం గిరిజన సహకార స్స్థ సమావేశ మందిరంలో వర్క్‌షాప్ ఏర్పాటు చేయడమైనది. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎం. పద్మ, సీతంపేట సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి శివశంకర్, అదనపు సంచాలకులు బి.వి. బాలయోగి, అడ్వైజర్ వి. చిన వీరభద్రుడు, ట్రైబల్ రీచర్స్ మిషన్ డైరెక్టర్ మందరాణి, ఉప సంచాలకులు పి. ఆదినారాయణ, మ్యూజియం నిర్వాహణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సభ్యులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని చర్చించారు

ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎకనమిక్స్ మరియు సోషల్ స్టడీస్ విభాగం నుండి ప్రొఫెసర్ డాక్టర్ నాగిరెడ్డి, ప్రొపెసర్ ఇ. నాగభూషణం, సీతంపేట సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి శివశంకర్, ఇతర సభ్యులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని వివిధ రకాల సూచనలు ఇచ్చారు.

# మేమూ ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నాం

## పాక్ సమర్థనీయత

ఇస్లామాబాద్: ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ స్వర్గధామంగా మారుతోందని అమెరికా సహా ప్రపంచ దేశాలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ భూభాగంలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఒప్పుకున్నారు. అయితే వాటిపై తమ దేశం కూడా చర్యలు తీసుకుంటోందని ఆసిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఓ మీడియా సంస్థతో మాట్లాడిన ఆసిఫ్ ఈ వివరాలను వెల్లడించారు. ఇటీవల చైనాలోని షామన్ వేదికగా జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో తొలిసారిగా లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల పేర్లను ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదంపై తీర్మానం కూడా తీసుకొచ్చారు. ఇది జరిగిన రెండు రోజులకే ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.






# రక్షణ రంగాలు దేశానికే గర్వకారణం

- ముగిసిన విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం
- వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్ర విశ్వవిద్యాలయం: రక్షణ రంగాల ఉద్యోగులు దేశానికి గర్వకారణమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో విపత్తు నిర్వహణ సర్టిఫికేట్ కోర్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రక్షణ ఉద్యోగులకు అవసరమైన కోర్సులను అందించే అవకావం ఏయూకు లభించిందన్నారు. త్వరలో రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఆహ్వానిస్తామన్నారు. విపత్తు నియంత్రణ చర్యలపై శిక్షణ పొందిన నిపుణులు తమ సేవలను సమాజానికి అందించాలన్నారు. రక్షణ రంగాలలో పదవీ విరమణ చేసిన తరువాత వీరు కొత్త జీవితాన్ని, ఉపాధిని పొందడానికి ఇటువంటి కోర్సులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేటికీ మానవుడు ప్రకృతిలోని నిఘూఢ అంశాలను తెలుసుకోవడానికి ప్రయత్నించడం జరుగుతోందన్నారు. శిక్షణ పూర్తిచేసిన వారు ఏయూకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని సూచించారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ విపత్తు నష్టాన్ని నివారించడానికి, ప్రాణాలను రక్షించడానికి ఇఉఇటువంటి నిపుణులు ఎంతో సహాయపడతారన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.ఇ బాబు మాట్లాడుతూ తీరప్రాంతాలలో విపత్తులు అధికంగా సంభవివచడం జరగవచ్చు కావున ప్రకృతి విపత్తుల సమయంలో నిర్వహణ నిపుణుల సేవలు అవసరమన్నారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ కామోడోర్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఏపి బడోల మాట్లాడుతూ రక్షణ రంగాల ఉద్యోగులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్హతలు, నైపుణ్యాలు వృద్ధి చేసుకోవడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో అడకమిక్ డీన్ ఆచార్య కె.నిరంజన్, మెట్రాలజీఓషనోగ్రఫీ విభాగాధిపతి ఆచార్య సి.వి నాయుడు, ఆచార్య ఎస్.ఎస్.వి.ఎస్ రామక్రిష్ణ, జి.భారతి, డాక్టర్ పి.సునీత, వి.లక్ష్మణ రావు, కె.ముని క్రిష్ణ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన రక్షణ రంగాల సిబ్బందికి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

హైదరాబాద్: శాస్త్ర సాంకేతికను మానవాళి ప్రయోజనానికి ఉపయోగించా లని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ (ఆదర్శ) డిగ్రీ, పీజీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ 50 ఏళ్లకిందట... నేటికీ విద్యా ర్థుల్లో విభిన్న రకాలుగా మార్పులు వచ్చాయన్నారు. కళాశాలకు రావాలంటేనే పలు రకాలుగా ఇబ్బందులు పడ్డా, నిస్వార్థం, సామాజిక స్పృహ, మానవత్వంతో విద్యార్థులు ఆలోచించే వార న్నారు. విద్యతో పాటు వారి దృక్పథం, ఆదర్శం. నిబద్ధత, నాడు కన్పించేదన్నారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి చెందుతున్న నేటి